RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక :277 ‖ హైదరాబాద్ ‖ సోమవారం, డిసెంబర్ 23, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ ఎంపీ అరవింద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి

## కార్మికులు, అధికారులు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, డిసెంబర్22వుదయం (ప్రతినిధి): సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.



# అమ్మవారిని దర్శించుకున్న సీతక్క

## తెలంగాణ మంత్రి దుర్గ గుడిలో ప్రత్యేక పూజలు



విజయవాడ , డిసెంబర్ 22. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన తెలంగాణ మంత్రి సీతక్క దుర్గగుడిలో ఆదివారం ఉదయంప్రత్యేక పూజలు నిర్వహించారుఅమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు అధికారులు, వేద పండితులు. అమ్మవారినీ దర్శనంచేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం సీతక్కను వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదం చిత్రపటం అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది గంగ శెట్టి అయ్యప్ప తదితరులు ఉన్నారు.

# తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బ

- అమ్మ లాంటి తెలంగాణ తల్లిని కాపాడుకుందాం
- బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఊహించుకోలేము
- తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైల పాత్ర మరవలేనిది
- ఎన్ఆర్ఐ బీఆర్ఎస్, జాగృతి, వివిధ తెలంగాణ ఎన్ఆర్ఐ సంస్థల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బతుకమ్మకు ప్రపంచ స్థాయి గుర్తింపునకు ఎమ్మెల్సీ కవిత కృషి: ఎన్ఆర్ఐలు
- తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ దాడిని తిప్పికొడుతాం: ఎన్ఆర్ఐలు

హైదరాబాద్ : తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని, ఆ చర్యను తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.



తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి... తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని, ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్ లైన్ సమావేశంలో అనేక దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమని అన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అటువంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు , మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, అంత అవసరం ప్రభుత్వానికి ఎందుకని అడిగారు. ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు. ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి పట్ల ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా అని ప్రశ్నించారు.

**బతుకమ్మకు ప్రపంచ స్థాయి గుర్తింపునకు ఎమ్మెల్సీ కవిత కృషి: ఎన్నారైలు**

బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎంతగానో కృషి చేశారని ఎన్నారై నాయకులు అన్నారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ ఆన్ లైన్ సమావేశంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలారా రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదిరించండి!

- ఆంక్షలు.. కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయండి!
- ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టండి!
- రైతన్నలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ!
- తెలంగాణ రైతన్నలకు వందనం..!



హైదరాబాద్, డిసెంబర్22వుదయం (ప్రతినిధి): నిన్న శాసనసభలో రైతు భరోసా మీద జరిగిన చర్చను మీరు చూసే వుంటారు! రైతు భరోసా పైనా ఏమీ చెప్పకుండా..ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి! బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులను ప్రదర్శించాడు! రైతు భరోసా పథకంపైన ఆంక్షలు.. అనుమానాలు.. సందేహాలు వేటికి సమాధానం చెప్పకుండా దాట వేసింది ప్రభుత్వం! అంతేకాదు.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుబంధు పథకంపై పచ్చి అబద్ధాలతో కూడిన దుష్ప్రచారాన్ని, దాడిని చేసారు! అన్నంపెట్టే రైతును దొంగలా చిత్రించే దుర్మార్గానికి ఒడిగట్టారు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే..కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది..! తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు..మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి తప్పించుకుంది సర్కారు! రైతన్నలారా...రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇది! స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం..ఏవో మాయోపాయాలు చేసి మమ అనిపించి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నారు! అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది..! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు ..గోస మాత్రమే మిగులుతుంది! ఉమ్మడి రాష్ట్రంలో సాగు సంక్షోభం లో మునిగి..వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోవడానికి కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక పాలసీలను పథకాలను ప్రవేశపెట్టింది.! తెర్లైన రైతు తేరుకున్నడు..ఆగమైన ఎవుసం బాగుపడ్డది! ముఖ్యంగా.. రైతుకు రంధి లేకుండా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది! రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయి చాచే దుస్థితి లేకుండా వానాకాలం.. యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే ఒక అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు! కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో తేడా చూప కుండా ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించాం! మొత్తం 11 సీజన్లలో 73 వేల కోట్ల రూపాయలను కర్షకుల ఖాతాల్లో జమ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం! అవినీతికి..లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు! యావత్ ప్రపంచం మెచ్చింది..దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి! అంతేకాదు%ా% మరో 28వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డాయి! ఈ రెండు స్కీమ్ ల ద్వారానే అక్షరాలా లక్ష కోట్ల రూపాయలు అన్నదాతల ఖాతాల్లో డైరెక్ట్ గా జమయ్యాయి! దుక్కి దున్నేవాడి దుఖం తీర్చాలన్న లక్ష్యంలో...రైతన్న మీద ప్రేమతో ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలు చేసాం! ప్రతి పైసాను సద్వినియోగం చేసుకొని..పుట్లకొద్ది పంటలు పండించి లక్షల కోట్ల సంపద సృష్టించారు మీరు!2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్లైనా అధికారంలోకి రావాలని అన్ని వర్గాలతో పాటు రైతాంగానికి కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చిన హామీలను గుప్పించింది! కేసీఆర్ ఎకరానికి 10వేలే ఇస్తున్నడు.. మేం పవర్ లోకి వస్తే 15 వేలు ఇస్తామని వాగ్దానం చేసారు! రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 15వేలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు! గద్దెనెక్కిన వంద రోజుల్లో తప్పకుండా అమలు చేసి చూపిస్తామని గ్యారెంటీ కార్డులు ఇంటింటికి తిరిగి పంచారు! కాంగ్రెస్ పార్టీ గెలిచి.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం గడిచిపోయింది! ఇంతవరకూ రైతు భరోసా జాడా పత్తా లేదు! పదిహేను వేలు ఇయ్యలేదు సరికదా వున్న పదివేలను ఊడగొట్టారు! ఇప్పటికే రెండు పంట సీజన్లు అయిపోయాయి..మూడో సీజన్ కూడా వచ్చేసింది! ఈ వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారు! నిన్న యాసంగి రూ.2500 కోత వేసారు! ఇప్పటి యాసంగి ఇస్తారో లేదో తెలియదు! మొత్తంగా ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! అన్నదాతల ఖాతాల్లో పడాల్సిన పైసలు ఇవి! రైతులకు హక్కుగా రావాల్సిన సొమ్ము ఇది! వదులుకోవద్దు!అందుకే ప్రతి రైతు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలి! ఈ సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని చెబుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం!

# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

- 'ముబారక్ అల్‌కబీర్ ఆర్డర్' ప్రదానం
- మోడీకి అది 20వ అంతర్జాతీయ అవార్డు
- కువైట్‌లో ప్రధాని మోడీకి వైభవోపేత స్వాగతం
- కువైట్ ఎమీర్‌తో విస్తృత చర్చలు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం కువైట్ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' స్వీకరించారు. అది ఆయనకు 20వ అంతర్జాతీయ అవార్డు. 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' కువైట్‌లో రాజపూర్వక గౌరవ పురస్కారం. మైత్రీ చిహ్నంగా దేశ, విదేశీ సార్వభౌమ ప్రభుత్వాధినేతలు, రాజ కుటుంబాల సభ్యులకు దానిని ప్రదానం చేస్తుంటారు. ఇంతకు ముందు ఆ అవార్డును బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జి బుష్ వంటి ప్రపంచ నేతలకు ప్రదానం చేశారు. కువైట్‌లో అధికార పర్యటన సందర్భంగా ప్రధాని మోడీకి వైభవోపేత స్వాగతం లభించింది. ఆయనకు బయన్ ప్యాలెస్‌లో గౌరవ వందనం సమర్పించారు. కువైట్ ఎమీర్ షేఖ్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబెర్ అల్ సబాహ్ ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) ప్రధాని మోడీ పర్యటన వివరాలను 'ఎక్స్'లో పంచుకుంది. 'చరిత్రాత్మక పర్యటనకు ప్రత్యేక స్వాగతం! వైభవోపేత స్వాగతం, గౌరవ వందనానికి కువైట్‌లో బయన్ ప్యాలెస్ వద్దకు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చారు. కువైట్ ప్రధాని గౌరవనీయ షేఖ్ అహ్మద్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబాహ్ సాదరంగా ఆహ్వానించారు' అని ఎంఇఎ తన ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా వర్తక, పెట్టుబడులు, ఇంధన శక్తి రంగాల్లో భారత్, కువైట్ సంబంధాలకు కొత్త ఊపు తీసుకురావడంపై దృష్టి కేంద్రీకరిస్తూ ప్రధాని మోడీ ఆదివారం కువైట్ ఎమీర్ షేఖ్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబెర్ అల్ సబాహ్‌తో విస్తృతంగా చర్చలు జరిపారు. షేఖ్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబెర్ అల్ సబాహ్ ఆహ్వానంపై ఆ గల్ఫ్ దేశంలో రెండు రోజుల పర్యటన జరుపుతున్నారు. 43 ఏళ్లలో భారత ప్రధాని ఒకరు కువైట్‌ను సందర్శించడం ఇదే ప్రథమం.

# సంపాదకీయం


## బీటలు వారుతున్న వివాహ వ్యవస్థ

విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు%ొ% వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగమవుతున్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగమవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటుతరంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం లేకపోలేదు.

# వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23 న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, 'భారత దేశపు రైతుల విజేత' గా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవంగా జరుపు కుంటారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దై, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్థంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు. రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరు గాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏ నాడూ ఉండదు. లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి,




అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి. ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకు తున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

కౌలు రైతులకైతే స్వంత భూమి కాక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయంకు నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ...వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పాములపర్తి



భారత ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన తొలి దక్షిణాత్యుడు. ఒకేఒక తెలుగువాడు పాములపర్తి వెంకట నరసింహారావు 1921 జూన్ 28న జన్మించి, డిసెంబర్ 23న మరణించారు. పివిగా లబ్ధప్రతిష్ఠులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర పారంగతుడు. అపరచాణుక్యు నిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవ స్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని భారత ఆర్థిక సంస్కరణల పితామహునిగా పేరొందిన మేధావి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధతంత్ర నిపు ణునిగా, చివరకు 1947 ఆగస్టు 15న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్నారు. అనేక అభిరుచులు కలిగిన నరసింహారావుకు సంగీతం, సినిమా, నాటకాలంటే ఇష్టం. భారతీయ ఫిలాసఫీ, సంస్కృతి, రచనా వ్యాసాంగం, రాజకీయ వ్యాఖ్యానం, భాషలు నేర్చుకోవడం, తెలుగు, హిందీలో కవితలు రాయడం, సాహిత్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. వివిధ పత్రికల్లో కలం పేరుతో అనేక వ్యాసాలు రాశారు. అమెరికా, పశ్చిమ జర్మనీలోని యూనివర్శిటీల్లో రాజకీయ అంశాలపై, అనుబంధ అంశాలపైన ప్రసంగాలు చేశారు.

విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో అంతర్జాతీయ దౌత్యానికి సంబంధించి ఆయన తన మేథావితనాన్ని, ప్రజ్ఞా పాటవాలను, రాజకీయ అనుభవాన్ని సమయోచితంగా ప్రదర్శిస్తూ వచ్చారు. 1980 జనవరిలో న్యూఢిల్లీలో జరిగిన యునిడో 3వ సదస్సుకు నరసింహారావు అధ్యక్షత వహించారు. 1980 మార్చిలో న్యూయార్కులో జరిగిన 77 దేశాల సమావేశానికి కూడా అధ్యక్ష బాధ్యతలు వహించారు. 1981 ఫిబ్రవరి అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన నిర్వహించిన పాత్ర విస్తృత ప్రశంసలు అందుకొంది. అంతర్జాతీయ ఆర్థికాంశాలపై వ్యక్తిగత శ్రద్ధ కలిగిన నరసింహారావు 1981 మేలో కారకస్‌లో జరిగిన 77 దేశాలు ఈసిడిసి సదస్సులో భారత ప్రతినిధి వర్గానికి వ్యక్తగతంగా నాయకత్వం వహించారు. భారతదేశానికి, భారత విదేశాంగ విధానానికి 1982, 1983 సంవత్సరాలు ఎంతో ముఖ్యమైనవి. గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో అలీనోద్యమం 7వ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వవలసిందిగా భారత్‌ను కోరడమైంది. దీనివల్ల అలీనోద్యమ అధ్యక్ష స్థానాన్ని భారత్ అలంకరించింది. ఇందిరాగాంధీ అలీనోద్యమం ఛైర్ పర్సన్ అయ్యారు.

న్యూఢిల్లీ శిఖరాగ్ర సదస్సుతోపాటు 1982లో అమెరికాలో జరిగిన అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశాలకు పి.వి.నరసింహారావు అధ్యక్షత వహించారు. 1957లో శాసనసభ్యునిగా రాజకీయ జీవితం ప్రారంభించిన పివి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో క్రమానుగతంగా ఉన్నత పదవులను కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞుడాయన కాంగ్రెస్ హయాంలో పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని తన చాక చక్యంతో, చాణక్యనీతితో పూర్తికాలం నడిపించారు. 1957లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగుసార్లు గెలిచారు. 1962లో మొదటి సారి రాష్ట్ర మంత్రియై, 62నుండి 64వరకు న్యాయ, సమాచార మంత్రిగా, 64నుండి వరకు దేవాదాయ, న్యాయ, 67లో వైద్య, ఆరోగ్య, 68నుండి 71వరకు న్యాయ సమాచార శాఖలను నిర్వహించారు. (71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు) ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. పీఠం అధిష్ఠించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాద్ ల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చిందీ ఆయనే. తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హన్మకొండనుండి లోకసభకు ఎన్నికైనారు ఎనిమిది, తొమ్మిదివ లోకసభలకు రాంటెక్ నుండి ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలో టిడిపి పోటీ లేకుండా 5లక్షల పైచిలుకు మెజార్టీతో గిన్నిస్ రికార్డు సృష్టించి, ఎన్నికై 10వ లోకసభలో అడుగిడి, 1980–81 కాలంలో కేంద్ర హోం విదేశీ వ్యవహారాలు, మానవవనరుల అభివృద్ధి శాఖలు చేపట్టారు. రాజీవ్ హత్య కారణంగా, 1991లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే దేశ 10వ ప్రధాని పదవిని చేపట్టారు. ప్రధానిగా ఆయన హయాంలో ఎన్నో మలుపులు...అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్క రణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్తగా ఉన్న మన్మోహన్ సింగ్ ను పిలిచి దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది.

1982లో నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ లో తీవ్రవాదాన్ని అణచి వేసిందీ ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖు లను అపహరించినపుడు, వారి డిమాండ్లను లెక్కపెట్టక బందీలను విడిపించిన ఘనతా ఆయనదే. ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్తాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయట పెట్టి ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలను కలిగి ఉండడం పివి ప్రభుత్వ సాధించిన విజయమే. బహుభాషా పండితులు 17 భాషలలో అలవోకగా, మాట్లాడ గలిగిన మేధావి. 1940లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాసారు. 1948 నుండి 51వరకు కాక తీయ పత్రిక సంపాదకునిగా పని చేశారు. విశ్వనాథ సత్యనారాయణ వేయి పడ గలను సహస్రఫణ్ పేరుతో హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. 1963లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో క్యూబా అధ్యక్షులు ఫిడెలను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయితీ పరుడు చివరి దశలో కోర్టులకు తిరగడానికి ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి.

ఆయన ప్రధానమంత్రి అయ్యాక మొదటిసారి హైదరాబాద్ వచ్చినప్పుడు కాబోలు, "ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డే"నని చెప్పుకున్నారు.


2004 డిసెంబర్ 28న తుది శ్వాస వదిలారు. తెలంగాణలో పివి జయంతిని కేసిఆర్ ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించడం, ఏడాది శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం.

# కవితా కళానిధి బలిజేపల్లి

కాలం ఏదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాధాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈ విధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది. ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది. బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 – జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు. ''తిరమై సంపదలెల్ల వెంట నొకరీతిన్"...'మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి'... 'చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష' ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... "దళమౌ పయ్యెదలో నడం గియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత

'సత్య హరిశ్చంద్రీయము' నాటకం లోనివే. భారతీయ భాషల్లో 'హరిశ్చంద్ర' నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండి తెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మిం చిన తరవాత అదే కథను 'సత్య వాది రాజా హరిశ్చంద్ర' పేరుతో మరాఠీలోనే 1917లో లఘు చిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మిం చాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొక సారి 1965లో చివరి సారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాష ణలు నాడు వెలుగు వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి. 1935లో తెలుగు తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ 'హరిశ్చంద్ర' సినిమాను తెలుగులో నిర్మించి నప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమ కూర్చడం విశేషం. 1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో 'సతీ అనసూయ', 'ధ్రువ విజయము' జంట సినిమా లను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం.

1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలి చిత్రంగా 'కృష్ణ జరాసంధ' సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యా లు సమకూర్చారు. 1939లో జగదీశ్ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరద రావు) దర్శకత్వంలో 'మళ్ళీ పెళ్లి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు. 1921–23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణ రావు వరకట్న పిశాచిని నిరసిస్తూ 'వరవిక్రయం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకానికి బలిజేపల్లి మాటల తోబాటు అందుకు అవసరమైన పాటలు కూడా రచించి మంచి స్క్రిప్టును తయారు చేశారు. పుల్లయ్య కోరికమీద అందులో బలిజేపల్లి పిసినిగొట్టు భూస్వామి 'సింగరాజు లింగరాజు' పాత్రను పోషించారు. 1940లో బలిజేపల్లి ఎ.వి.ఎం వారు నిర్మించిన 'భూకైలాస్', న్యూటన్ స్టూడియో తరఫున వై.వి.రావు నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన 'విశ్వమోహిని' సినిమాలకు సంభాషణలు సమకూర్చారు. శ్రీజగదీశ్ సంస్థ బ్యానర్ మీద దర్శకనిర్మాత సమర్పించిన రెండవ చిత్రం 'విశ్వమోహిని'. ఈ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చింది బలిజేపల్లి లక్ష్మీకాంతం. 1942లో "జీవన్ముక్తి" చిత్రానికి మాటలు పాటలు సమకూర్చిన బలిజేపల్లి 'రాజగురు' పాత్రను పోషించారు. బుర్రకథను ఆధారం చేసుకొని బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించగా, బలిజేపల్లి అద్భుతమైన కథను సమకూర్చి, దానికి



సంభా షణలు, పాటలు రాశారు. ఇందులో బలిజేపల్లి నవభోజరాజు పాత్రను పోషించడం విశేషం. 1944లో శ్రీజగదీష్ ఫిలిమ్స్ వై.వి.రావు 'తహసిల్దార్' అనే చిత్రాన్ని నిర్మించగా బలిజేపల్లి 'సీతయ్య', 'పానకాలు' అనే రెండు పాత్రలను పోషించారు. బలిజేపల్లి రచించిన నవల 'బ్రహ్మరథం' ఆధారంగా1947లో శ్రీవెంకట్రామా పిక్చర్స్ బ్యానర్ మీద మీర్జాపురం రాజావారు ప్రథమ కానుకగా చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వంలో 'బ్రహ్మరథం' చిత్రాన్ని నిర్మించగా, చిత్రానికి కథ, మాటలు, పాటలు బలిజేపల్లి సమకూర్చారు. బలిజేపల్లి కథ, మాటలు, పాటలు సమకూర్చి నటించిన చివరి సినిమా 'రక్షరేఖ' (1949). ఆర్. పద్మనాభన్ నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి, అంజలీదేవి, కస్తూరి శివరావు, వంగర వెంకటసుబ్బయ్య, కనకం, గంగారత్నం ముఖ్య తారాగణం. ఇందులో బలిజేపల్లి ప్రతాప మహారాజు పాత్రను పోషించారు. అక్కినేని ఆయన కొడుకు సుధాకరుడుగా నటించారు. గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా ఇటికంపాడులో 23 డిసెంబర్, 1881 సంవత్సరంలో నరసింహ శాస్త్రి, ఆదిలక్ష్మమ్మలకు జన్మించిన బలిజే పల్లి 30 జూన్,1953న కాళహస్తిలో పరమ పదించారు.

## వైభవంగా సహస్ర మహా గాయత్రి యజ్ఞం...



నాగర్ కర్నూల్ డిసెంబర్ 22(వుదయం ప్రతినిధి) శ్రీ సహస్ర మహా యజ్ఞ సమితి నాగర్ కర్నూల్ జిల్లాకమిటీ వారి ఆధ్వర్యంలో మార్గశిరమాసం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం కోరిన భక్తుని ఇండ్లలో సహస్ర గాయత్రి యజ్ఞం వైదిక సాంప్రదయం ప్రాకారం వేద మంత్రోచరణాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు యజ్ఞ కమిటీ అధ్యక్షులు భూత్పూర్ కృష్ణయ్య,కార్యదర్శి మిదిదొడ్డి శివశంకర్ లు తెలిపారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లోని వాస రమేష్ బాబు,రాధా రాణి దంపతులతో వారి స్వగృహంలో సహస్ర గాయత్రి యజ్ఞాన్ని వేద మంత్ర చరణాల మధ్య కమిటీ సభ్యులచే నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ గాయత్రి హోమం భక్తుల ఇంటిలో జరువుకోవాలని, హోమం ద్వారా ఎంతో పుణ్యఫలితం దక్కుతుందని,హోమము, యజ్ఞ నిర్వహణతో ప్రకృతి పులకరించి సమస్త జీవుల సుభిక్షం కొరకు సహాయం పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రుత్వికులు కటకం విజయకుమార్,మిడిదొడ్డి చంద్రశేఖర్,ఆకారపు ఫణి కుమార్,దయానంద్, ఇరువెంటి బాలయ్య,గిరి, సొన్నతి రామ్మోహన్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సహస్రగాయత్రి యజ్ఞంఉచితంగా నిర్వహిస్తామని,భక్తులు కేవలం పూజ సామాగ్రి మాత్రమే తెచ్చుకోవాలని అన్నారు.

భక్తులు మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440205792, 9014932408 లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రైతులు బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నడికూడ, డిసెంబరు 22) (వుదయం ప్రతినిధి): నడికూడ మండలంలోనిరైతులు బ్యాంకు పథకాలను వినియోగించుకోవాలని ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం కోరారు నడికూడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పరకాల ఎస్బిఐ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎం షేక్ అబ్దుల్ రహీం మాట్లా డుతూ- రైతులు బ్యాంకు రుణం తీసుకోవడంతో పాటు తిరిగి చెల్లిం తడం ముఖ్యమని, చెల్లించలేని పరిస్థితిలో ఉంటే బ్యాంక్ అధికారులకు ఇబ్బందులు తెలపాలని అన్నారు. రైతులకు తక్కువ వడ్డీకే పంట రుణాలను బ్యాంకు ఇస్తుందని, బ్యాంకు సేవలను రైతులు పొందాలని అన్నారు. మూడు మహిళా సంఘాలకు లోన్ మంజూరు చెక్కులను అందించారు. ఎంపీవో చేతన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు సాగు చేయడం మానేస్తే ప్రజలకు ఆహార ధాన్యాల కొరత వస్తుందని అన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న పథకాలతో వ్యవ సాయంలో రాణించాలని, రైతులు తమ వారసులను కూడా సాగు వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు ఎస్. బీఐ బ్రాంచ్, ఏటీఎంను ఏర్పాటు చేయాలని ఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, వరంగల్ చీఫ్ మేనేజర్ త్రివేణి, పరకాల బ్రాంచ్ మేనేజర్ సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## చర్లపల్లిలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

నడికూడ, డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి): నడికూడ మండలంలోని ఛర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని హెచ్ఎం అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదం డ్రులు వివిధ రకాల వంటకాలను పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్న నాటి నుంచే మంచి పౌష్టికాహారాన్ని అందించినట్లయితే వారు ఆరో గ్యంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట డిసెంబర్22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలోమాధల సూరిబాబు మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అనంతరం ఏకుల పోతమ్మ తల్లి దేవాలయ సన్నిధిలో మందలపల్లి గ్రామానికి చెందిన రేగళ్ల మధు కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు , అనంతరం నల్లగుల్ల శేఖర్ కుమార్తె అన్నప్రాసన వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణలి ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర వసంతం, పర్వత నేని ప్రసాద్, వాసం శ్రీను, దొడ్డ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు..

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన



జన్నారం,డిసెంబర్ 21(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ కుమార్ శనివారం రోజున మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం చేపట్టారు.అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తిని బతికించేందుకు సిపిఆర్ పద్ధతి ఉపయోగపడుతుందని,ఆ వ్యక్తి గుండెపై సిపిఆర్ విధానాన్ని ఎలా ఉపయోగించాలో స్వయంగా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎల్కతుర్తి లో సిపిఐ 99 వ వారోత్సవాలు...



ఎల్కతుర్తి డిసెంబర్ 22(వుదయం ప్రతి నిది) సిపిఐ 99వ వార్షికోత్సవాలు ఎలుకతుర్తి మండల కేంద్రంలో లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగింది సిపిఐ మండల కార్య దర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ 19 25 డిసెంబర్ 26 సిపిఐ పార్టీ కాన్పూర్ లో పుట్టి 2025 డిసెంబర్ 26 కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంలో ప్రజలకు పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల సాగుభూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉంది అని ఆయన అన్నారు అదేవిధంగా తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసి 4 500 మందిని బలిదానం చేసిన చరిత్ర సిపిఐ కి ఉంది ప్రజల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేస్తే ప్రజల మధ్య ఉండేది కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే కమ్యూనిస్టు పార్టీ అక్కడే ఉంటుందని ఆయన అన్నారు పోరాటాలు ఉదృతం చేసి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఇండ్ల స్థానాలు వచ్చేవరకు పోరాటాలను ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే కేంద్రమంత్రి వర్గం నుండి భర్తరపు చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు అమిత్ షా వ్యాఖ్యాల ద్వారా భాజపా నిజ స్వరూపం బహిర్గతమైందని ఆయన్ని ప్రధాని మోదీ సమర్థించడం ద్వారా దేశానికి పరిపాలించే అర్హత కూల్ పోయిందని అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం అమలవుతుందని స్పష్ట చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామర వెంకటరమణ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిమ్మల మనోహర్ మర్రి విజయ్ సుర మొగిలి మరి పెల్లి తిరుమల వేముల కుమారస్వామి గడ్డం రాజనర్సు పోచయ్య కొండ చరణ్ పెండ్యాల బన్నీ పెండ్యాల అర్జున్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన కాంగ్రెస్ నేత మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి.) రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల కేంద్రానికి చెందిన దశరథంను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అతనికి వ్యక్తిగతంగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు..

ఈ కార్యక్రమంల: ఎండ్ రషీద్, మాడుగుల శంకరయ్య, తిరుపతిరెడ్డి, పురుషోత్తం, అన్యపు రామస్వామి, పుట్ట యాదయ్య, జంగిలి కొండలు, జంగిలి ఆనంద్, రేవెల్లి రాజు, మట్ట నాగార్జున, డేవిడ్, గోరేటి భరత్, గంగపువ్వు ఆంజనేయులు, ఎండి ఖాదర్, మాడుగుల రమేష్, ఎండి సమీర్, మహేందర్, మల్లేష్, పాల్గొన్న

## బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుని గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది.



ఖానాపురం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు దేశాగాని సతీష్ నూతన గృహప్రవేశానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి యూత్ నాయకునికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాషా, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె మస్తాన్, మాజీ సర్పంచ్ గుగులోతు సుమన్, నాయకులు గూగులోత్ బాలునాయక్, ఎస్కే మౌలానా, నేలమర్రి నాగరాజు, పసునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగి అఫ్జల్ కు ఘన సన్మానం...

### ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న అఫ్జల్ పదవీ విరమణ మహోత్సవం కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని అఫ్జల్ ను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ) 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని అభినందించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగి అఫ్జల్ అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు , బ్రాంచ్ నాయకులు గౌస్ , తీగల క్రాంతి కుమార్ , అశోక్ కుమార్ , రామస్వామి , నరేందర్ , రషీద్ , సీతారామరాజు , రఫీ , వి శ్రీనివాస్ , డానియల్ , రాజేశ్వరరావు , కుమార్ , రాజశేఖర్ , సంపత్ , అనిల్ , సక్రు , మల్లారపు కొమురయ్య , శ్రీనివాస్, పవన్,ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి కాక10 వర్థంతి



చెన్నూరు డిసెంబర్22(వుదయం ప్రతినిధి): చెన్నూర్ నియోజకవర్గం లోని చెన్నూరు కోటపల్లి మండల కేంద్రం లో నీ కేంద్ర మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ గడ్డం వెంకటస్వామి కాక10 వ వర్థంతి సందర్భంగా కోటపల్లి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్ ఆధ్వర్యంలో కాకా 10వ వర్థంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ నేస సమ్మయ్య చింత రమేష్ బూడిద మల్లయ్య చింత సుధాకర్ చెన్నూరి వెంకటి ఎనగందుల సంపత్ శ్రీనివాస్ కొమిరెల్లి రాజన్న బండ మధుకర్ కొమిరెల్లి వెంకటేష్ శేగం తిరుపతి శేగం చిన్న లస్మయ్య కొమిరెల్లి గణపతి సూరిశెట్టి పోచం కొత్తవడ్ల సమ్మయ్య యూత్ పానగంటి మల్లిఖార్జున్ కన్న సంపత్ మానిపెల్లి పవన్ చిలుముల పురషోత్తం మానిపెల్లి సాయి కొమిరెల్లి ప్రవీణ్ చెన్నూరి విష్ణు చిలుముల రవి కుమార్ సూరిశెట్టి ప్రశాంత్ పాలొగొన్నారు

## ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తా

రెండున్నర లక్షల వ్యయంతో సైదులు దర్గా వద్ద రేకుల షెడ్డు నిర్మాణం టాస్క్ సీఈవో కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 22 (వుద యం ప్రతినిధి) నియోజకవర్గంలోని వయా గ్రామాలలో గతంలో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తానని టాస్క్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు ఆదివారం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో సైదులు దర్గా వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన రేకుల షెడ్డు ను ఆయన ప్రారంభించారు నిర్వాహకులు జంగమ్మ , మీనయ్య , సైదులు,, సర్వేష్, నగేష్ , రామచంద్రయ్య, వెంకటేష్ , జంగయ్య, జగన్, సత్యనారాయణ తోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గణిత టాలెంట్ టెస్ట్ లో స్లెట్ విద్యార్థుల ప్రతిభ





జన్నారం,డిసెంబర్ 22(వుదయం విలేకరి) జగిత్యాల లోని జ్యోతి హై స్కూల్ లో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ లో జన్నారం మండల కేంద్రంలో గల స్లెట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ ఏ.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.గత ఆదివారం రోజున ఆ పాఠశాలలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ లో స్లెట్ పాఠశాలల నుండి ఎస్.అక్షర రెండవ స్థానంలో జే.అభిరామ్ ఆరవ స్థానంలో నిలిచారని అన్నారు.ఆదివారం రోజున గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆ విద్యార్థులకు జగిత్యాలలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్లెట్ గ్రూప్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, స్లెట్ విద్యాసంస్థల డైరెక్టరేట్ ఏనుగు రజిత రెడ్డి,ప్రిన్సిపల్ షరీన్,స్లెట్ ఎక్స్ లెన్స్ ప్రిన్సిపల్ శ్యామ్లాల్,గణిత ఉపాధ్యాయుడు రంజిత్ అభినందించారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



మేట్ పల్లి డిసెంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ విదిత్ రెడ్డి గార్డెన్లో ఆదివారం జరిగిన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమారుడి నామకరణ వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు దురిశెట్టి అనుదీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 22 (వుద యం ప్రతినిధి) చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు ఆదివారం కల్వకుర్తి తనంలో పర్యటించారు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిన్న హోటల్ వద్దకు వెళ్లి నిర్వాహకుని సమస్య అడిగి తెలుసుకుని నేరుగా ఎమ్మెల్యే దోష వేసి , మటన్ షాపు వద్దకు వెళ్లి మటన్ కొట్టి, కూరగాయల అమ్మే వారి వద్దకు సమస్యలు అడిగి అడిగి తెలుసుకున్నారు అందరిని ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,, సంజీవ యాదవ్, రమాకాంత్, సురేందర్ రెడ్డి, జంగయ్య యాదవ్, అలీ , తో పాటు పలువురు నాయకులు ఉన్నారు

# పట్టుదల ఫలించింది



పినపాక నియోజకవర్గం డిసెంబర్22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు అభ్యర్థనలు సమర్పించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అవసరమైన బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, సైడ్ డ్రైనేజీలు, రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మంత్రి అభ్యర్థించారు. నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన నిధులను కూడా త్వరగా మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గం లోని పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్లి, నీకోసం అభివృద్ధి తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేయడంపై హామీ ఇచ్చారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, ప్రజలకు మౌలిక సదుపాయాలు చేరే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ ప్రయత్నం పినపాక ప్రజల అభివృద్ధి పట్ల ఆయన కట్టుబాటును చాటిచెప్తోంది. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తిమేర సహకారం అందిస్తానని, ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని ఆయన వెల్లడించారు. పినపాక ప్రజల అభిమానం, ఎమ్మెల్యే పట్టుదల అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేశారు ఎమ్మెల్యే పాయి వెంకటేశ్వర్లు.

# జాడివారి మల్లికార్జున బోనాల జాతర ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 22(వుదయం ప్రతినిధి) జాడివారి మల్లికార్జున బోనాల జాతర ఆదివారం ప్రారంభమైయ్యాయి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో తెనుగువాడలో ప్రతి సంవత్సరం జరిగే జాడి వారి మల్లికార్జున స్వామి బోనాల జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు కమిటీ సభ్యులతో పాటు భక్తులు ఉత్సవ విగ్రహాలతో గోదావరి స్థానానికి వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించారు గోదావరి వద్ద పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం జరిగే బోనాల జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సైనిక్ స్కూల్లో. సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్.

ఖానాపురం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి. మండలంలోని అశోక్ నగర్ శివారులోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ లో 2005 – 2007 సంవత్సరానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించినట్లు సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుని ఎవరెవరు ఏ స్థాయిలో స్థిరపడ్డారో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తెలుసుకున్నారు, ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకొని ఒకరినొకరు నవ్వుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పూర్వ విద్యార్థులు కమిటీ వేసుకుని గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఈ






కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏసీబీ సీఐ సమ్మయ్య, రేలారే రేలా ఫేమ్ కిరణ్, పూర్వ ఓటాయి గ్రామ సర్పంచ్ మరియు ప్రస్తుత ఉపాధ్యాయుడు రమేష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ తోపాటు పలువురు పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడ్డట్టు తెలిపారు.

# వెంకటస్వామి గొప్ప రాజకీయ వేత్త



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 22(వుదయం ప్రతినిధి) కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి గొప్ప రాజకీయ వేత్తని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం "స్టేట్ ఫంక్షన్" గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలు, శ్రామిక వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన గొప్ప రాజకీయవేత్తని ఆయన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు




కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆనంద్ షాపింగ్ మాల్ అధినేత చింతకింది ప్రసాద్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ లింగారెడ్డి ఆడేపు మధు శీలం వేణు గోపాల్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కర్ణకర్ మురళి చెట్ మల్లీ రంజిత్ గుప్తా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూభారతితో రైతులకు చేరువకానున్న రెవెన్యూ సేవలు...



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) భూపరిపాలనలో సువర్ణాధ్యయంగా అసెంబ్లీలో భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టం -2024 బిల్లు పాస్ కావడం పట్ల తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం ఆయన సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రజలకు మెరుగైన నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వో ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు చట్టాన్ని తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చట్ట రూపకల్పనలో సీసీఎల్ ఏ నవీన్ మిట్టల్ భూ చట్టాల నిపుణులు సునీల్ కుమార్ లు ఎంతో కృషి చేశారన్నారు చరిత్రలో నిలిచి పోయేలా నూతన ఆర్వో ఆర్ చట్టం ఉందని రైతుల కోణం నుంచి ప్రజల రెవెన్యూ ఉద్యోగుల సంఘ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు తయారు చేసిన చట్టం భూ భారతి ప్రతి స్థాయిలో రెవెన్యూ అధికారులు రైతులకు ప్రజలకు సేవలను వేగంగా అందించే అవకాశం ఉంటుందన్నారు ఉమ్మడి రాష్ట్రంలో రెండు తెలంగాణ రాష్ట్రంలో ఒకటి ఆర్వో ఆర్ చట్టాలు వచ్చాయని ఈ మూడింటి కంటే ఇప్పుడొచ్చిన భూ భారతి చట్టంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తమ అసోసియేషన్ తరపున ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ విఠల్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా పిట్టల అర్జున్

దమ్మపేట డిసెంబర్22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం సిపిఎం జిల్లా మూడవ మహాసభ ఈనెల 20,21 తేదీల దమ్మపేట:-భద్రాద్రి కొత్తగూడెం సిపిఎం జిల్లా మూడవ మహాసభ ఈనెల 20,21 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలో రానన్నకాలంలో పాలకవర్గాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ శ్రామిక కార్మిక రైతాంగ కష్టజీవులు అందరిని సమైక్యపరిచి ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయటం కోసం అనేక తీర్మానాలు చేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలు కాలానికి నూతన జిల్లా కమిటీ లోకి దమ్మపేట మండలం నుంచి వరుసగా మూడవసారి పిట్టల అర్జున్, నూతన జిల్లా కమిటీ సభ్యునిగా పార్టీ మండల కార్యదర్శి , మోరంపూడి శ్రీనివాసరావును మొదటిసారిగా జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. మండలంలో రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నిర్ణయాలను వివిధ వర్గాల్లోకి తీసుకెళ్లడానికి కోసం ప్రజలు



ఎదుర్కొంటున్న రక్షణ సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. లో ఇల్లందు పట్టణంలో జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలో రానన్నకాలంలో పాలకవర్గాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ శ్రామిక కార్మిక రైతాంగ కష్టజీవులు అందరిని సమైక్యపరిచి ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయటం కోసం అనేక తీర్మానాలు చేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలు కాలానికి నూతన జిల్లా కమిటీ లోకి దమ్మపేట మండలం నుంచి వరుసగా మూడవసారి పిట్టల అర్జున్, నూతన జిల్లా కమిటీ సభ్యునిగా పార్టీ మండల కార్యదర్శి , మోరంపూడి శ్రీనివాసరావును మొదటిసారిగా జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. మండలంలో రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నిర్ణయాలను వివిధ వర్గాల్లోకి తీసుకెళ్లడానికి కోసం ప్రజలు ఎదుర్కొంటున్న రక్షణ సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# నిజామాబాద్ జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించండి...

**ఆర్ఓబి నిర్మాణాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి...**

**జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ ఓఎల్ఎస్ సర్వే చేసి కేంద్రానికి నివేదించండి...**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్...**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి...**

కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల నిజామాబాద్ జిల్లాలో నవోద%ఖు%ల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తో కలిసి ఈ రెండు జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు ఈ సందర్భంగా రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ సీఎంకు వివరించారు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించిందన్నారు కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వే ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని కోరారు మరోవైపు జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరయ్యే దశలో ఉందని దీనికి



కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ముఖ్యమంత్రితో చర్చించారు తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు

# పీవీ కాక ల వర్ధంతి వేడుకలు...

కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘంలో ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు స్వర్గీయ పివి రావు దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల (గడ్డం) వెంకటస్వామి ల వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం హక్కుల కోసం పివి రావు ఎంతగానో కృషి చేశారన్నారు గూడు లేని వారి కోసం గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరుని గుడిసెలగా మార్చుకున్న ఘనత వెంకటస్వామికి దక్కుతుందన్నారు ఇప్పుడు జరుగుతున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కు వ్యతిరేకంగా గడ్డం వివేక్ వెంకటస్వామి చేస్తున్న పోరాటాన్ని మరువలేమన్నారు నాటి నుండి నేటి వరకు మాలల అభ్యున్నతి కోసం హక్కుల కోసం పోరాడుతున్న వీరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్ ప్రధాన



కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్ ఉపాధ్యక్షులు గోరుమంతుల సత్తయ్య కోశాధికారి సామల వేణుగోపాల్ సహాయ కార్యదర్శి కండ్ల మైకల్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య బలిజ రాజారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ మగ్గిడి వెంకటి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా వెంటనే హోం శాఖ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి.

భూపాలపల్లి డిసెంబర్22(వుదయం ప్రతినిధి): జయశంకర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని నిరసన వ్యక్తం చేశారు....ముందుగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ఆయనను స్మరించుకోవడం జరిగింది...ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ టిఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి రేగుంట నర్సయ్య మాదిగ,, జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ. లు మాట్లాడుతూ.... పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.. ..




అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడారని వెంటనే ఆ మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు... దేశంలో కోట్లమంది అనగారిన వర్గాలకు దైవం లాంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ,అంతటి మహోన్నతమైన వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా కించపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర మంత్రివర్గం నుంచి తక్షణమే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

... భారత రాజ్యాంగం పట్ల దాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల గౌరవం లేని అమిత్ షా ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హుడు కాదని ఏమాత్రం సిగ్గు ఉన్నా వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి బహిరంగంగా అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని తెలియజేశారు...లేనిపక్షంలో దేశవ్యాప్తంగా అడుగడుగునా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీస్ భూపాలపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల నర్సయ్య మాదిగ,, జిల్లా ప్రధాన కార్యదర్శిపుల్ల సతీష్ మాదిగ,, జిల్లా కార్యదర్శిబచ్చల చిరంజీవి మాదిగ,, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ శీలపాక హరీష్ మాదిగ,, మలహార్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ,,మండల నాయకులు శ్యామ్,, రేణుకుంట్ల డేవిడ్,, సాల్మాన్ రాజ్,,చీమల ప్రవీణ్,, తాటికొండ రాకేష్ మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జి వెంకటస్వామి కాక వర్ధంతి వేడుకలు..

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి డిసెంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్ లో ఆదివారం పెద్దలు కేంద్ర మాజీ మంత్రి జి వెంకట స్వామి కాక వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలల మాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కౌన్సిలర్ మర్రి సహదేవ్ మాజీ వైస్ చైర్మన్ కోఆప్షన్ మార్గం గంగాధర్ మాధవరెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ పూదారి నర్సాగౌడ్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ పిప్పర రాజేష్ శ్రీనివాసరావు వెంకట్ జాజాల రాజ్ గోపాల్ జాకీర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ జావెలింగ్ త్రో విభాగంలో చరణ్ రాష్ట్రస్థాయికి ఎంపిక.

## విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థికి అభినందనలు.

## విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు తోట రవి.



ఖానాపురం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి.సీఎం కప్ జావెలింగ్ త్రో విభాగంలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికీ ఎంపికైన కర్రె చరణ్ కు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు తోట రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ధర్మరావుపేట గ్రామ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి కర్రె చరణ్ సీఎం కప్ జావెలింగ్ త్రో క్రీడా విభాగంలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ జావెలింగ్ త్రో క్రీడ పోటీలకు ఎంపిక అవడం స్కూలుకు గ్రామానికీ గర్వకారణం అన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

# మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప.



బెజ్జూర్ డిసెంబర్ 22 ( వుదయం ప్రతినిధి )బెజ్జూర్ మండలం అందుగులగూడ గ్రామానికి చెందిన తొర్రెం వెంకటలక్ష్మి శుక్రవారం అనారోగ్యంతో ఆసిఫాబాద్ లోని బిసి వసతి గృహంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గ ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి. 20 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ఒక క్వింటాల్ బియ్యం అందించారు . అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జూర్ మండల మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు మరియు నాయకులు కోనేరు అభిమానులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధి లక్ష్యం మంత్రి సుభాష్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో వు దయం ప్రతినిధిబోడపాటి వరప్రసాద్వ్యవసాయ వ్యవసాయే తరా ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా యువత ఆలోచనలకు అనుగుణంగా

ఆలోచన కలిగిన వారికి ఆర్థికంగానూ పెట్టుబడి ఉండి ఆలోచన లేని వారికి వ్యాపార వ్యూహాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు ఆదివారం వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ అనే కార్యక్రమంలో భాగంగా యువ వ్యాపారవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా అవగాహన సదస్సు నిర్వహించారు

సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు కీలక భూమిక పోషిస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు ఆదివారం స్థానిక వి ఎస్ ఎం కళాశాల నందు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ పేరిట నిరుద్యోగ యువతీ యువకులకు ఎమ్ ఎస్ ఎం ఇ పరిశ్రమల స్థాపన కై అవగాహన సదస్సును నిర్వహించారు. మంత్రివ ర్యులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు వినూత్న ఆలోచనలతో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా పరిశ్రమల స్థాపన ఒక ఆచరణీయ వృత్తిగా ఎంచుకునే వారిని అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు నిరుద్యోగ యువత ఆలోచనలకు అనుగు ణంగా వారికి ఆసక్తి ఉన్న రంగంలో పరిశ్రమలు నెలకొల్పుకు నేందుకు దరఖాస్తు దగ్గర నుండి రుణాలు కల్పనతో పా టుగా రాయితీలతో ప్రోత్స హిస్తూ పరిశ్రమ స్థాపన దిశగా అన్ని దశలలో పూర్తి సహకారం అందించేందుకు సిబ్బం దిని బృందాలుగా నియ మించడం జరిగింద న్నారు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు విషయంలో అన్ని విధాల సహకరించ డానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ దిశగా ఒక ప్లాట్ ఫారం మీకు అన్ని విధాల సహకరించేం దుకు స్థాని కంగా 24/7 అందుబాటులో ఉండే విధంగా మీతో పాటు నడవడానికి సిద్ధంగా ఉ ండేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. కొబ్బ రి ముడిసరుకు ఆధారంగా 15 రకాల విలువ ఆధారిత వస్తువులను తయారు చేసేందుకు అవకాశాలు మెండుగా ఉ న్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఆరు నెలలలో రాష్ట్రంలో పరిశ్రమ స్థాపన కొరకురూ 1,50,000 కోట్ల పెట్టుబడులను తె చ్చింద న్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా సామాజిక భద్రతా పిం ఛన్లు 4 వేలకు పెంచి ఇవ్వడం జరుగుతో%శీ% న్నారు. పరిశ్రమల స్థాపనలో 35% రాయితీలను అదేవి ధంగా పరిశ్రమలకు పెట్టుబడులకు గాను బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించడం ద్వారా పరిశ్రమల స్థాపనకు ఇటోదికంగా సహాయ పడటం జరుగుతుంద న్నారు. నిరుపేద వితంతువులకు కుట్టు, ఎంబ్రాడయిరీ కుట్టు పరిశ్రమలు నెలకొ ల్పుకు నేందుకు అవసరమైన పెట్టుబడిని తానే సమకూ ర్చడం జరుగుతుందని మంత్రివర్యులు హామీ ఇచ్చారు. కోటిపల్లి గ్రామ సమీ పంలో 350 ఎకరాలు ప్రభు త్వ పట్టా భూములు ఉ న్నాయని పాడి పరిశ్ర మపై ఆసక్తి ఉన్న రైతులకు పాడి గేదెల యూనిట్లు కొరకు రుణాలు ఇప్పించి పశుగ్రాసం పెంచుకునేందుకు పట్టా భూమిని, పశుగ్రాస విత్త నాలను ఇవ్వడం జరుగు తుందన్నారు. అరటి పండ్లును సోలార్ డ్రైయర్ ద్వారా విలువ ఆదారికంగా మార్చుకుని లాభాన్ని అర్జించవచ్చునని ఆయన స్పష్టం చేశా రు..ప్రతి ఇంట్లో ఓ పారి శ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రభుత్వ సహకారం తో నిరుద్యోగ యువత పారిశ్రామికవేత్త గా మారటానికి ఈ అవగాహన ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. త ద్వారా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుం దన్నారు సీఎం, డిప్యూటీ సీఎంలు దూర దృష్టితో ఆలోచించి నూతన పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలమైన వాతా వరణం సృష్టించడంతో పాటు ఆర్థిక భద్రత, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ఉద్యం పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ అందించే ప్రోత్సాహకాలకు అర్హతసాధించాలని సూచిం చారు. స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసే నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా చేయూత అందిస్తామ న్నారు. వినూత్న ఆలోచ నలతో ముందుకు రావాలని నిరుద్యోగ యువతకు పిలుపుని చ్చారు.జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పరిశ్ర మలు ఏర్పాటులో ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. మంత్రివర్యులు ప్రత్యేక చొరవ తీసుకొని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ పేరిట పరిశ్రమల స్థాపనకు ఎంతగానో కృషి సల్పు తున్నారని ఆ దిశగా నిరుద్యోగ యువత తమ వినూత్న ఆలోచనలతో ఆసక్తిని కనబరిచి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా జీవన ప్రమాణాలను మెరుగు పరుచు కోవాలని ఆకాంక్షించారు. మంత్రి వర్యులు నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా స్థానికంగా ఒక ప్లాట్ఫారాన్ని సృష్టిం చారని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడ పాలని కార్మికశాఖ మంత్రి ఎంతో తపిస్తున్నారన్నా రు. పరిశ్రమ స్థాపనకు ముందుకు వచ్చే వారికి పెట్టుబడులు అందించ డంతోపాటు వారు తయా రు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌలభ్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ముందుగా నిరుద్యోగ యువత వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలియపరిస్తే ఆ దిశగా టీములు ఆయా రంగ పరిశ్రమల ఉత్పత్తి విధి విధానాలపై అవగా హనను పెంపొందిస్తారని తెలిపారు. నైపుణ్యాలను పరిగణనలో తీసుకుని వాటి ఆధారంగా పరి శ్రమల ఏర్పాటుకు అవకాశాలు నిండుగా ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రాథమిక సెక్టార్ అయిన వ్యవసాయ అనుబంధ రంగాలు ఉ న్నప్పటికీ రెండో సెక్టార్ పారిశ్రామి కంగా అంతంత మాత్రమే ఉందని ఈ ఎం ఎస్ ఎం ఈ ద్వారా మరిన్ని పరి శ్రమలు రావాలని ఆయన ఆకాంక్షించారు. రెండవ సెక్టార్ అయిన పారిశ్రా మిక రంగ అభివృద్ధికి మంత్రి వర్యులు తీసు కున్న చొరవను ఆయన ఈ సందర్భంగా అభినం దించారు. పారిశ్రామిక రంగ సెక్టారుకు ప్రభుత్వం నుండి ఏ సహకారం కావాలన్న తప్పనిసరిగా అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కొత్తపేట శాసనసభ్యు లు బండారు సత్యానంద రావు రెవిన్యూ డివిజన్ అధికారి డి అఖిల, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్ తాసిల్దార్ సావిత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు

# కేంద్ర మంత్రివర్గం నుండి అమీషాను తొలగించాలి.



అందోల్ , డిసెంబర్22(వుదయం ప్రతినిధి): భారతరత్న దాదాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషాను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే తీసివేయాలని మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన సభలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది రామారావు డిమాండ్ చేశారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చాక ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి కులమతాలకు అతీతంగా ప్రపంచం గర్వపడేలా భారతదేశానికి రాజ్యాంగం రచించిన మహనీయుడు అంబేద్కర్ అని అలాంటి వ్యక్తిని అవహేళన చేసే విధంగా కేంద్ర మంత్రి మాట్లాడం అవివేకమన్నారు. దేవుళ్లను తలుచుకుంటే స్వర్గానికి పోతారు, అంబేద్కర్ను పదేపదే తలుచుకోవడం ఏమిటని కించపరిచే ల మాట్లాడిన అమీషాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించి వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. ప్రపంచ అగ్రరాజ్యం అమెరికా సైతం అంబేద్కర్ జన్మదినాన్ని నాలెడ్జ్ డే ప్రకటించిందని ఇది గర్వకారణం అన్నారు. భారతరత్న అంబేద్కర్ ఒక కులానికో మతానికి చెందిన వాడు కాదని అందరి వాడని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ స్వతంత్రాలు, రిజర్వేషన్లు అందుతున్నాయంటే అది ఆ మహనీయుడి చలువేనని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే అమిత్ షాను తొలగించి కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారని, త్వరలో హైదరాబాద్ ముట్టడిని చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బాలరాజ్, అశోక్, బీసీ నాయకులు, కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పులో సత్తా చాటిన పందిరి మనీష్



జన్నారం,డిసెంబర్ 22(వుదయం విలేఖరి) మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో జన్నారం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పందిరి మనీష్ వివిధ క్రీడా విభాగలలో ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శనివారం నిర్వహించిన కుస్తీ,సైక్లింగ్,వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచారు.హైదరాబాద్ లో డిసెంబర్ 27న జరిగే పోటీలలో పందిరి మనీష్ పాల్గొననున్నారు.ఆయనను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కోట్నాక తిరుపతి అభినందించారు.

# జాతీయ అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది

## బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్




యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్, లీడర్షిప్ జాతీయ అవార్డు-2024 ను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో టీజేఎస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పీడిత తాడిత వర్గాల ఉన్నతి కోసం విశేష సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ఈ అవార్డు తనకు సమాజంలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లోని జెడ్ పీ ఎస్ ఎస్ బాలికల పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



బాసర డిసెంబర్ 22 ( వుదయం ప్రతినిధి) శనివారం ప్రభుత్వ ఆదేశానుసారంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని ఆదేశించడం వలన జెడ్ పీ ఎస్ ఎస్ ముధోల్ బాలికల పాఠశాలలో పోషక వర్గ సమావేశంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థినిలు పలు రకాల తెలంగాణ వంటకాలను , పలు రకాల తీపి వంటకాలను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. విద్యార్థినిలు పోషకులు ఉపాధ్యాయులు ఆస్వాదించి వంటకాల పట్ల సంతృప్తి చెందినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి గీతా మేడం గారు విద్యార్థినిలు రుచికరమైన వంటకాలను సంప్రదాయ పద్ధతులు తయారుచేసి ప్రదర్శించడం ఒక గొప్ప విషయమని ఎప్పటికీ మర్చిపోలేరని భవిష్యత్తులో సంసార జీవితంలో వంటకాల పట్ల ముందుకెళ్తారని సంస్కృతి సంప్రదాయాలను కాపాడడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపినారు. వంట చేయడం పట్ల విద్యార్థిలకు ఆసక్తి ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి గీతా మేడం గారు,కవితా మేడం గారు, నీరజ, అంజుమ్ పర్వీన్, స్వర్ణలత ,షహీద్ పర్వీన్ కవిత యాదవ్, కే గంగాధర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియా సభ్యులకు క్రిస్మస్ కానుక అందజేసిన... కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి.



బూర్గంపహాడ్ డిసెంబర్ 22 (వుదయం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా సభ్యులకు పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి క్రిస్టమస్ పండగ సందర్భంగా కానుకను అందించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులకు సుమారు 25 వేల రూపాయల విలువచేసే నూతన వస్త్రాలుతో పాటు గిఫ్ట్ ను అందించారు. గత 25 సంవత్సరాల నుండి క్రిస్టమస్ పండగ సందర్భంగా సెమి క్రిస్టమస్ వేడుకల భాగంగా 150 మందికి చీరలు పంపిణీ చేస్తూ అందరి ఆదరణ పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయంలో ఆమె చేసిన సేవలు మండల కాంగ్రెస్ నాయకులే కాకుండా జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడా అభినందించేవారన్నారు. ఒకపక్క పార్టీలో కీలకంగా పనిచేస్తూ మరొక పలు సందర్భాలలో నిరుపేదలకు అండగా ఉంటూ సేవలు చేయటం ఆనందదాయకమన్నారు. ఆమెను ప్రింట్ మీడియా నుండి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుగుణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, జి ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# సమాజ సేవకునికి వరపూజలో నూతన వధూవరుల చేత ఘనంగా సన్మానం



నిర్మల్ జిల్లా కుబీర్ మండలం డిసెంబర్22 (వుదయం విలేఖరి మండలంలోని కుబీర్ మండలానికి చెందినసోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పందరి పలు సామాజిక సేవలో చురుకుగా పాల్గొనడమే కాకుండా ఇటీవల """""భారత్ సేవ్ పురస్కార్ అవార్డు""""" అందుకున్న సందర్భంగా ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానం కుబీర్ నందు సీతావార్ శ్రీలత-రాజారాం కూతురు అనూష,రకొండే సంగీత-గోవింద్ గార్ల కుమారుడైన వినీత్ వరపూజ సందర్భంగా నూతన వధూరవరుల చేత సామాజిక సేవకుడు డాక్టర్ సాప పందరి దంపతులకు ఇరు కుటుంబాల వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల తల్లిదండ్రులు, బంధువులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు భూమి గుర్తింపు

**మంత్రి వాసంశెట్టి సుభాష్**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వు దయం బ్యూరో బోడపాటి వరప్రసాద్**



రామచంద్రపురం, డిసెంబర్ 22 : స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహిస్తూ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ద్వారా పరిశ్రమలు స్థాపన కోసం కోటిపల్లి రేవు సమీపంలో 350 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రామచంద్రపురం లోని %జంఎ% కళాశాల ప్రాంగణంలో జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని, దేశ వర్తమాన భవిష్యత్తును ప్రభావితం చేసేది వారేనన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి లక్ష 50 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. పర్యాటక రంగాన్ని కుడా పారిశ్రామిక రంగంగా గుర్తించారని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలని పిలుపునిచ్చారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అందరికీ ప్రోత్సాహం ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో 8 పెద్ద పరిశ్రమలు వెనక్కి తిరిగి పోయాయని విమర్శించారు. దేశంలో 4 వేలు చొప్పున పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒకటేనని, ఆ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. భర్తలను కోల్పోయిన 125 మంది వితంతువులను గుర్తించి వారితో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రామచంద్రపురం లో 6 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో మండలానికి ఒక ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్( రక్త నిధి ) ఏర్పాటుకు, వృద్ధ,అనాధ ఆశ్రమాలు ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. సంపదతోనే సృష్టి, పేదరికం లేని సమాజం సాధ్యమవుతుంది అన్నారు. ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఇస్తూనే, స్వయం ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సుభాష్ వెల్లడించారు.

నైపుణ్యమే పెట్టుబడిగా యువత ముందుకు రావాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఆత్మవిశ్వాసం దృఢ సంకల్పం, బలమైన కోరిక ఉంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు

# వెంకటస్వామి కి భారతరత్న ఇవ్వాలి...

**కాక వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్**



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) పేద ప్రజల ఆశాదీపం స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇల్లు లేని పేద ప్రజల కోసం పోరాటాలు చేసి ఎందరికో నీడను కల్పించిన వెంకటస్వామి ఇంటిపేరే గుడిసెల వెంకటస్వామిగా మారిందన్నారు ప్రత్యేక తెలంగాణ తొలి దశ పోరాటంలోనూ మలిదశ పోరాటంలోనూ పోరాడి తొలి దశ పోరాటంలో బుల్లెట్ దెబ్బతిన్న వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు స్వర్గీయ గడ్డం వెంకటస్వామికి భారతరత్న అవార్డు ఇవ్వాలని జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమళ్ళ సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి తదితరులు పాల్గొన్నారు

# కే ఎం ఓ జి ఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...

**నూతన అధ్యక్షురాలుగా డాక్టర్ స్వీతి అనుప్**




కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఇస్తా బంకేట్ హాల్లో ఆదివారం కోరుట్ల మెట్పల్లి అబ్ స్ట్రేటీషియన్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (కే ఎం ఓ జి ఎస్) కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ రాష్ట్ర గైనకాలజిస్టుల అధ్యక్షులు నరసింహారెడ్డి కార్యదర్శి అరుణ సుమన్ కోరుట్ల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ మెట్పల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వై అనూప్ రావు లు పాల్గొన్నారు కోరుట్ల మెట్పల్లి అబ్ స్ట్రేటీషియన్ అధ్యక్షురాలుగా డాక్టర్ స్వీతి అనుప్ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల మెట్పల్లి వైద్యులకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు గైనిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేసిన మహిళా బాధితులకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి మహిళా వైద్య నిపుణురాల్లు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన.

**ఘనంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు.**

**వినియోగదారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఠాకూర్ రతన్ సింగ్.**



ఖానాపురం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి.జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై వినియోగదారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఠాకూర్ రతన్ సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వినియోదారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ మనం ఏ వస్తువునైనా కొన్నప్పుడు తప్పనిసరిగా అట్టి షాపు నుండి బిల్లు తీసుకోవాలి మనం కొన్న వస్తువులు ఏమైనా తేడా వస్తే బిల్లు ద్వారానే మనం కొనుగోలు చేసిన వస్తువుల నష్టాన్ని మోసాన్ని కన్స్యూమర్ కోర్టు ద్వారా పైసా ఖర్చు లేకుండా 90 రోజులలో తిరిగి పొందవచ్చునని తెలుపుతూ, ఇట్టి విషయాలను ప్రతి ఒక్క వినియోగదారుడు తెలుసుకోవాలని తెలుపుతూ చాలామందికి వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన లేకపోవడంతో చాలామంది వినియోగదారులు పలు రకాలుగా నష్టపోతున్నారని విద్యార్థులకు తెలుపుతూ మీరైనా చైతన్యవంతులై వినియోగదారుల హక్కుల చట్టంపై మీ తల్లిదండ్రులతో పాటు పలువురికి వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు వినియోగదారుల హక్కుల చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలుపుతూ, మనం కొనుగోలు చేసిన వస్తువులలో తేడా గోల్మాల్ మోసమని తెలిస్తే వెంటనే వినియోగదారుల హక్కుల కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 00 333 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే సత్వరమే మీకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల వినియోగదారుల అధ్యక్షుడు కే లక్ష్మయ్య, డివిజన్ వినియోగదారుల అధ్యక్షుడు బెజ్జంకి ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, మోడల్ స్కూల్ వార్డెన్ కే లావణ్య, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాన్ని సందర్శించకపోవడం బాధాకరం.!

**- శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, డిసెంబర్ 22(వుదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడం దుర్మార్గం. కనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరరికి కూడా వెళ్ళలేదు బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు మానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు.ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యు కడుతున్నారు క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు.పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదుఅల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుంది...ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడు నీ స్థాయి తగ్గించాల్సిన అవసరం మాకు లేదు...మనిషి ప్రాణం పోయినా లెక్కలేదా...? ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్టు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారు...

బిజెపి అడ్డగోలుగా జీఎస్టీ పెంచుతుంది

దానిపైన కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడకపోవడం సిగ్గుచేటుబిజెపి నాయకులకు జీఎస్టీ మీద సోయి లేదు 100 రూపాయల పాప్కాన్ మీద జిఎస్టి 50 రూపాయలు పోతే సామాన్యుల వరకు ఏ విధంగా ఉంటుంది . గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లలేదు .కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయింది

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుంది

బిఅరెస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు...అసెంబ్లీ లో మాట్లాడమంటే రోజుకో వేషం వేస్తూ పబ్బం గడిపారు

మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు...మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారు

మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన అఖిలు మాకు ఎంతో బాధ కలుగుతుంది పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉంది కానీ ఆయన కాపాడుకోవడం లేదు దొంగల ముఠాలో చేరి ఈరోజు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతుంటే ఎంతో బాధ వ్యక్తం చేశ%శీ

%కాంగ్రెస్ పార్టీ లో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ పార్టీ గురించి విమర్శించిన పెద్దమనిషి ఈ రోజు అదే పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తారా ? గతంలో పలు మార్లు మంత్రిగా నియమించింది మొన్నటి వరకు పీసీసీ అధ్యక్షుడు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ?

వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కామెంట్స్

దయ్యాలు వెదలు వల్లించినట్టు ఉన్నాయి ఈ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులను చుస్తేనే అర్ధమవుతుంది.

మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీరు బంగారు తెలంగాణా చేస్తానని అప్పుల కుప్పగా మార్చారు.

అసెంబ్లీ సమావేశాలు సినిమాలతో పోలుస్తున్నారు...

కాంగ్రెస్ వాళ్ళు రైతు రుణమాఫీ చేయరు వీళ్ళ వల్ల కాదు అన్నావు ఈ రోజు రైతు రుణమాఫీ చేయించి చూపించాం.

మీరు పది సంవత్సరాల్లో చేయ లేనిది మేము ఒక సంవత్సరంలోనే చేసి చూపించాం

ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే గడిచింది ఇంకా నా లుగు సంవత్సరాలు ఉన్నాయి

అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తాం

పాప్ కార్న్ పై %+ూ% పెంచిన కేంద్ర ప్రభుత్వం గురించి బీజేపీ నేతలు మాట్లాడాలి

రేవంత్ రెడ్డి మా రియల్ హీరో.. రాబోయే రోజుల్లో అసలు సినిమా చూపిస్తాం.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి.శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నుండి శివారు కాలనీని రక్షించండి...

**జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రం సమర్పించిన ప్రెస్టేజ్ పార్కు కాలనీవాసులు...**



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) కల్లూరు గ్రామ శివారులోని కాలనీలో వర్షాకాలంలో వచ్చు వరద నీటి సమస్య గురించి కాలనీలోనే సేఫ్టీ ట్యాంకు డ్రైనేజీ సమస్య గురించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రం అందజేశారు కల్లూరు గ్రామ శివారులోని ప్రెస్టేజ్ పార్కు కాలనీలో సుమారు 50 కుటుంబాలు రెండు వందల మంది నివసిస్తున్నారు. ఇండ్లలోకి ప్రతి వర్షాకాలంలో పైనుండి గుట్టలు వ్యవసాయ భూముల నుండి ఉధృతమైనటువంటి వరద ప్రవాహం వచ్చి కాలనీ మొత్తం జలమయం అవుతుంది గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఇబ్బందిని కాలనీవాసులందరం ఎదుర్కొంటున్నాము కావున ఇట్టి వర్షాకాలపు నీటిని చెరువులోనికి మళ్ళించడానికి రోడ్డుకు ఇరువైపులా పెద్దదైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి అట్టి వర్షపు నీరుని కాలనీకి రాకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నట్లు తెలిపారు అలాగే డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్ సౌకర్యం కాలనీలోని ప్రతి ఇంటికి కలదు ఇట్టి సెప్టిక్ ట్యాంక్ డ్రైనేజీ వాటర్ కాలనీ నుండి బయటకు వెళ్లడానికి మార్గం లేకుండా వలన అక్కడి వాతావరణం మొత్తం దుర్గందంతో కలుషిత మగుతున్నది ఇట్టి దుర్గంధం దుర్వాసనతో ఏరియా మొత్తం దోమలు తయారై కాలనీలో చాలామందికి జ్వరాలు ఇతరత్న వ్యాధులు వ్యాపిస్తున్నాయి అలాగే నిత్యం కాలనీకి చెత్త బండి పంపించి ఎలాంటి తడి పొడి చెత్త అక్కడ జమ కాకుండా చేస్తూ రెగ్యులర్గా కాలనీని శుభ్రంగా ఉంచగలరని కోరుతున్నాం కావున ఇట్టి డ్రైనేజీ వ్యవస్థను కాలనీ నుండి బయటకు తీసుకెళ్లి దగ్గరలోని ఏదైనా ప్రదేశంలోకి పంపే ఏర్పాటు చేయగలరని ప్రెస్టేజ్ పార్క్ కాలనీవాసులు జువ్వాడి నర్సింగరావుకు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో రాచమడుగు వెంకటేశ్వరరావు బెజ్జంకి శ్రీనివాసరావు పడాల నారాయణ గౌడ్ సత్యనారాయణ లక్ష్మణ్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు

# ఘనంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



జన్నారం,డిసెంబర్ 22 (వుదయం విలేకరి) గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను జన్నారం పట్టణంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు యూనియన్ బ్యాంక్,స్టేట్ బ్యాంక్ ఆఫ్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లను సందర్శించి బ్యాంకులలో లావాదేవీలు,వాటిని గణించే పద్ధతిని బ్యాంకు సిబ్బంది వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట్,స్టేట్ బ్యాంక్ మేనేజర్ మహేష్,తపాలాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్,ఫీల్డ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)



గద్వాల డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి జోగులంబ గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడుగా కొత్తపల్లి ఆంజనేయులు అలియాస్ (అంజి) ను ఆదివారం రోజున రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం సభ్యుల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నూతనంగా రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గతంలో నన్ను రియల్ ఎస్టేట్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందని, నాపై ప్రేమ అభిమానంతో రెండవసారి కూడా నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యుల అందరికీ మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా గతంలో రియల్ ఎస్టేట్ పై ఉన్న సమస్యలపై అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేశానని ప్రస్తుతం కూడా అలాంటి సమస్యలు ఏవైనా తమ దృష్టికి వస్తే పరిష్కార దిశగా అడుగులు వేస్తానని, స్వలాభం చూసుకోనని అందరి రియల్ ఎస్టేట్ సంఘం నాయకుల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ నన్ను రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రేమ ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# స్వర్ణగిరి ఆలయంలో పరంజ్యోతి నృత్య ప్రదర్శన

- కళ్ళకు కట్టినట్లుగా శ్రీనివాసుని కళ్యాణం
- గోదాదేవి గా పరంజ్యోతి నాట్య ప్రదర్శన
- నాట్యం తో నర్సంపేటకు ప్రత్యేక గుర్తింపు..





వరంగల్, డిసెంబర్ 22,వుదయం ప్రతినిధి:వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ కళాక్షేత్రం నాట్య గురువు మడిపెద్ది పరంజ్యోతి తన 50 మంది శిష్య బృందంతో కలిసి ప్రసిద్ధ పుణ్య క్షేత్రం స్వర్ణగిరిలో నాట్య ప్రదర్శన చేశారు.ఈ నాట్య ప్రదర్శన ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గోదా దేవిగా(అలివేలు మంగమ్మ)పాత్రలో పరంజ్యోతి నాట్య ప్రదర్శన చేసి,శ్రీనివాసుని కళ్యాణం కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు.పవళింపు సేవను పరంజ్యోతి శిష్య బృందంతో ప్రదర్శించి దేవా దేవుడికి నీరాజనం సమర్పించారు.

పరంజ్యోతి,శిష్య బృందం నాట్య ప్రదర్శన తో నర్సంపేటకు ఒక గుర్తింపు లభించింది.పరంజ్యోతి శిష్య బృందం నాట్య ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకోవడంతో అభినందనలు వెల్లువెత్తాయి.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) :తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుదర్శన హెూమం ,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో తెలంగాణ వాగ్నేయకారుడు, ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బహ్మచారి,పుట్టఆంజనేయులు, క ట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరమేష్, కురెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడపక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికి సాయి కిరణ్,కార్తిక్,





యాదగిరిగుట్ట గురుస్వాములు నాగరాజు, నవీన్, భాస్కర్ ,జేపీ రెడ్డి, రాంరెడ్డి ,ఉదయ్, వెంకటేష్, శ్రీనాథ్, ధారా నవీన్, భజన బృందం జగదీష్ ,సందీప్, సిద్దు పాల్గొన్నారు

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫేర్వెల్ వేడుకలు



మెట్ పల్లి డిసెంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆదివారం ఇంటర్మీడియట్ ఫేర్వెల్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆర్ ఎల్ సి డాక్టర్ దాసరి రాజేందర్ లు పాల్గొన్నారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సౌకర్యం కొరకు ఎంతో ఖర్చు చేస్తుందని దీనిలో భాగంగా గురుకులంలో చదివే విద్యార్థులు మంచి గా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని మైనారిటీ గురుకుల పాఠశాలకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలన్నారు అనంతరం గురుకుల పాఠశాల యాజమాన్యం సిఐ నిరంజన్ రెడ్డిని శాలువాతా సన్మానించారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కన్కం తిరుపతి హరీష్ రాకేష్ సయ్యద సమీనా అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా చెట్టి శ్రీధర్...



కాసిపేట డిసెంబర్ 22 (వుదయం విలేకరి) కాసిపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా చెట్టి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఆదివారం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన కాసిపేట ప్రెస్ క్లబ్ మహాసభ సమావేశంలో నూతన కాసిపేట ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెట్టి శ్రీధర్(నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులుగా టంగుటూరి రవిరాజ్(మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కంటం తిరుపతి(ఆంధ్రజ్యోతి), ముఖ్య సలహాదారులుగా సయ్యద్ నజీర్ హుస్సేన్(సిటీ కేబుల్, ప్రజా జ్యోతి), కోశాధికారిగా లద్దూరి రమేష్ కుమార్(నవ తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా గంధం దినేష్(ఈనాడు), మోతీరాం(వుదయం) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన చెట్టి శ్రీధర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు

# న్యూట్రిషన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ కందగట్ల. కళావతి నరహరి.





సంగెం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి మండలంలోని కుంటపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర :ప్రాణస్వి న్యూట్రిషన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ కందగట్ల. కళావతి నరహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల మానవ శరీరానికి పోషకహారాలు సరిగా అందక దీర్ఘకలీక వ్యాధులకు గురివుతున్నారు.

కావున హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా శరీరానికి కావలసిన సరి అయిన పోషకాలు అంది సంపూర్ణమైన ఆరోగ్యన్ని క్రమంగా సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం నాగసాని. రఘునాథం మాట్లాడుతూ హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ గత 45 సంవత్సరాల నుండి వివిధ రకాల ఆరోగ్యరూగ్మాతలకు ఒక కోర్స్ తీసుకోవడం ద్వారా దివ్య ఔషాదం గ పనిచేస్తు ఇది ఒక కలియుగ సంజీవని గా ప్రతి ఒక్కరికి లైఫ్ కొచ్ సలహాలు సూచనలు పాటిస్తూ మెరుగైన ఆరోగ్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమలో క్లబ్ ఇంచార్జ్ అడ్డగట్ల శారద రఘుపతి క%శీ%టపల్లి మాజీ సర్పంచ్ కావటి. వెంకటయ్య, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వాసం. రజిత సాంబయ్య, ఎలుగోయా లింగయ్య, కాగితాల జగన్నాధం, మొగిలయ్య, రౌతు. నర్సయ్య, దానం. స్వామి, జున్న. రాజమల్లు, పెంతల. ప్రతాప్, కావటి. రాజు, జక్క. వీరాస్వామి, దుండి. సుధాకర్, గోపతి. రాజు, సారంగం, ఎల్లాస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ జువ్వాడి కృష్ణారావు



మేట్ పల్లి డిసెంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ విదిత్ రెడ్డి గార్డెన్లో ఆదివారం జరిగిన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమారుడి నామకరణ వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బిసి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈకార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జువ్వాడి కృష్ణారావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు దురిశెట్టి అనుదీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ...



భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్22(వుదయం ప్రతినిధి): డిప్యూటి డైరెక్టర్ శ్రీమతి మణెమ్మఎ హెచ్ ఎస్ ఆర్లపదం పాఠశాలను అకస్మిక తనిఖీచేశారు. న్యూ డైట్ మెనూపరిశీలించి, తగు సూచనలు చేశారు.పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులతోఫలితాల సాధన కోసం సూచనలు చేసి,విద్యార్థులుతో సమావేశమై వారికి చదువు మొక్క ఆవశ్యకత తెలియచేశారు. న్యూ మెనూఅదే విధంగాపరిశీలించి తగు సూచనలు చేశారు.పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయలు పరీక్షలలో సి. డి.ఈ గౌడు విద్యార్థులనుగ్రేడ్,బి లోకి వచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్చెమ్ కారం, సోమశేఖర్, వార్డెన్వసంతం, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, వెంకటేశ్వర్లుతదితరులు ఉన్నారు

# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం మూటకొండూరు మండల మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల జనరల్ బాడీ సమావేశం బోగారం వీరస్వామి బొట్ల గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కొల్లూరి ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ... జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ గ్రామ పంచాయతీలలో కార్మికులకు అందలేదని ఆరు ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను అందించాలని వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి వస్తుందని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం మీద తీర్మానం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడేపు ఇస్తారి, గోసంగి పరమేశ్వర్, మారబోయిన అశోక్ కాసగళ్ల రవి బోగారం వీరస్వామి కార్యదర్శి గంధం వల్ల నరసింహ పల్లె మనమ్మ బొట్ల గణేష్ కందుల సుదర్శన్బొట్ల అరుణ గిరిబోయిన పెద్దలు అంజయ్య సర్వయ్య యాదయ్య కిష్టయ్య శంకరయ్య లక్ష్మీ నరసయ్య తిరుమలమ్మ విట్టల్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి



జన్నారం,డిసెంబర్ 22(వుదయం విలేకరి) ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేయాలని జన్నారం మండలంలోని పైడిపల్లి అటవీ బీట్ అధికారి తస్వీర్ అన్నారు. ఎఫ్ఆర్ఓ సుష్మారావు ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం ఆయన పైడిపల్లి గ్రామ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లను, చెత్తను సిబ్బంది సహాయంతో తొలగించారు. అటవీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అగ్ని ప్రమాదాలు జరగవని ఆయనన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ వాచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ది బేకర్స్ హెవెన్ ను ప్రారంభించిన కోలన్ గోపాల్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22,(వుదయం ప్రతినిధి ),కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి, కార్పొరేటర్ చిట్ల దివాకర్ తో కలిసి ప్రగతి నగర్ కమాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ది బేకర్స్ హవెన్ ను ప్రారంభించారు. నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అతిధులు నిర్వాహకులకు, యాజమాన్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కాటపల్లి దగ్గర రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : బీఎస్పీ భువనగిరి జిల్లా ఇంచార్జి గంధమల్ల లింగాస్వామి ఆధ్వర్యంలో మోత్కూర్ హైవే కాటేపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణ అనంతరం రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ ప్రభుత్వం వెంట పడితే 10 సంవత్సరాలు ఐన పూర్తి చేయలేదు అని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం అయింది అని, ఇప్పటికీ ఈ రోడ్డు పనులు పూర్తి చేయలేదు అని ఈ ప్రభుత్వం ఐన మొండి వైఖరి నీ విడనాడి రోడ్డు పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదు అని దున్నపోతు మీద వాన పడినట్టు ఉందని విమర్శించారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే త్వరలో కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. నాంచారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని శంఖుస్థాపన చేసి సంవత్సరం అయింది కానీ తట్టెడు మట్టి తీయలేదు వెంటనే పనులు ప్రారంభించాలని, కాల్వపల్లి కొండాపురం గ్రామం మధ్యలో బ్రిడ్జిని నిర్మించాలన లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వం గతే శంకరగిరి మాన్యాలే అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి ఆడెపు ఉపేందర్ , కాటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీన్, ప్రసాద్, శివ, దుర్గ ప్రసాద్, మహేష్ , మణి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది 5వేల ఆర్థిక సహాయం.

## మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.

ఖానాపురం డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి. మండలంలో బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నారగాని శ్రీనుగౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతిని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాలవేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపించిన ఐదువేల రూపాయలను మృతుని కుటుంబానికి బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట



నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాషా, యూత్ నాయకుడు గంగాపురం రాజ, నాయకులు షేక్ మౌలానా, ఎస్కే మస్తాన్,నేలమారి నాగరాజు, పసునూరి నరసయ్య, కోడి సోమలింగం, తండా వీరన్న, నారగాని వెంకటేశం,పల్స సారయ్య, పసునూరి రాములు,గొంది నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్

కరీంనగర్ (వుదయం ప్రతినిధి):కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన



లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు.

ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధికి సహకరించండి...

## ముఖ్యమంత్రిని కలిసి విన్నవించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లో వారి నివాసం లో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రతిపాదనల పై చర్చించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జగిత్యాల పట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ ??క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్ని వైపులా విస్తరించింది ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు కండ్లపల్లి చెరువు మోతె చెరువు చింతకుంట లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగు నీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు జగిత్యాల పట్టణాన్ని అమృత్-2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి భూగర్భ డ్రైనేజీకి ఏర్పాటు చేయవలసిందిగా జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద ఎస్ టి పి మంజూరు కొరకు ప్రతిపాదించవలసిందిగా కోరారు జగిత్యాలకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి చర్చించారు జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు బీర్ పూర్ మండలంలో కేజిబివి పాఠశాలకు స్థలం నిధుల కేటాయింపు ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది జగిత్యాల రూరల్ మండలానికి కేజీబీవీ పాఠశాల మంజూరు కు ప్రతిపాదనలు పంపాలని కోరారు జగిత్యాల నియోజకవర్గంలో క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చలిగల్ వాలంతరి క్షేత్రంలో ఏర్పాటు చేయాలని కోరారు అల్లి పూర్ ను మండలంగా గతంలో ప్రతిపాధించడం జరిగింది మండలంగా ఏర్పాటు చేయాలని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని నీ జగిత్యాల మున్సిపల్ లో విలీనం చేయాలని జగిత్యాల అర్బన్ రూరల్ మండలంను పునర్విభజన చేయాలని కోరారు ఇటీవల డిల్లిలో కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిదులు మంజూరు చేయాలని కోరగా రాష్ట్రం నుండి ప్రతి పాధనలు పంపాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎంపి ధర్మపురి అరవింద్ కి సూచించిన కేంద్ర మంత్రి ఈసందర్భంగా ముఖ్యమంత్రి ని వారి నివాసంలో కలిసి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం గురించి చర్చించారు

# కోదాడ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ పూజలు



కోదాడ టౌన్ డిసెంబర్ 22(వుదయం)ఉప్పలమ్మ తల్లి దీవెనలతో రవాణా, వర్తక,వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, విద్య, ఉపాధి రంగాలు సుభిక్షంగా ఉండాలని పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ సంధర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు కోదాడ ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిసన్తూ సంస్కృతి,స ంప్రదాయాలను కొనసాగిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ ఎలమందల నరసయ్య,సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు,సామినేని ప్రమీల, పైడిమర్రి వెంకటనారాయణ,దొంగరి శ్రీను, విలాస కవి నరసరాజు, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై రాజు

మెట్ పల్లి డిసెంబర్ 22 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజు ఆదివారం మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు



# ఆంగ్ల నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22,(వుదయం ప్రతినిధి ),కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట్ శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ నాగదేవత దేవాలయం ధర్మకర్త మేకల నాగేష్ ఆలయ కమిటీ సభ్యులు వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్త ఆధ్వర్యంలో రూపొందించిన ఆలయ ఆంగ్ల నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను కోలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# విద్యార్థులకు క్విజ్ పోటీలు

జన్నారం,డిసెంబర్ 22(వుదయం విలేకరి) మండలంలోని అక్కపెల్లి గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత శాస్త్రంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.మౌనిక, కరుణా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కవి సమ్మేళనం లో ఇప్ప ఉమారాణికి సన్మానం

కొండపాక డిసెంబర్22(వుదయం ప్రతినిధి): విమల సాహితీ సంస్థ ప్రముఖ కవి, డా. జెల్ది విద్యాధర్ రచించిన " కోహినూర్" కవితాసంపుటి' పుస్తకావిష్కరణ సభ ఆదివారం రోజు సిటీ కల్చరల్ సెంటర్ చిక్కడపల్లిహైద్రాబాద్ లో నిర్వహించారు. కళారత్న డా. బిక్కి కృష్ణ ప్రముఖ కవి, రచయిత విమర్శకులు సభాధ్యక్షులుగా వ్యవహరించగ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న ఆచార్య కొలకలూరి ఇనాక్ ,పద్మ శ్రీ మూర్తీదేవి అవార్డుల గ్రహీత, పూర్వ ఉపకులపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి, ముఖ్యఅతిథిగా,విశిష్ట అతిథిగా శైలజ మిత్ర ప్రముఖ కవయిత్రి, విమల సాహితీ సమితి గౌరవ సంపాదకులు, ఆచార్య శిఖామణి ప్రముఖ రచయిత, కవి సంధ్య సంపాదకులు విశ్రాంత ఆచార్యులు తెలుగు విశ్వవిద్యాలయం, డాక్టర్ నాశేశ్వరం శంకరం, రోహిణి పంజాల, డాక్టర్ రాదాకుసుమ లాంటి



పలువురి రచయితల మధ్య ఘనంగా నిర్వహించిన కవి కమ్మేళణం లో కొండపాక మండల పరిధిలో మర్పడగ జడ్ పి హెచ్ఎస్ లో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఇప్ప ఉమారాణి తను రాసిన" అమ్మ' పై కవిత నుసభలో ఆహుతులందరి సమక్షంలో పాడి వినిపించగా సభికులందరు అభినందనాలు తెలుపుతూ ఘణంగా సన్మానించారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి తుర్కపల్లి : డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 -2004 సంవత్సరం కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కొండాపూర్ గ్రామానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి శివరాత్రి రామచంద్రం అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాబోవు కాలంలో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహకారాలను అందజేస్తామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కనుక నాగరాజు, కొక్కొండ రాజ్ కుమార్, గోనె వెంకటేష్, చాడ మురళి, కనకయ్య, నరసింహులు, మెరుగు శ్రీకాంత్, దాసరి పెంటయ్య, జహంగీర్, శీను, గణేష్, కవిత, నమిత, వెంకటమ్మ ,ప్రసన్నారెడ్డి, అశ్విని ,గీత, శోభారాణి పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మేయర్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన 4వ డివిజన్ కాలనీ వాసులు వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలు, కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయగలరని కోరారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని, అదే విధంగా మౌలిక సదుపాయాలు రూప కల్పనకు ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయం లో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి / డిసెంబర్ వుదయం ప్రతినిధి : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం పి జి. వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆయన చిత్రపటానికి పూలవమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, వ్యవసాయం శాఖ అధికారి గోపాల్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచు దుప్పటిని కప్పుకున్న జడ్చర్ల

జడ్చర్ల, డిసెంబర్ (ఎ.ఎం.ఎస్): మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం శనివారం ఉదయం మంచు దుప్పటితో కప్పేసుకుంది. జడ్చర్ల మండల కేంద్రంలోని నిన్నటి కంటే ఉష్ణోగ్రత తక్కువ కావడంతో వృద్ధులు, చిన్నారులు చలితో అవస్థలు పడుతున్నారు. పొగమంచుతో మినీ క్రీడా ప్రాంగణంలో కాశ్మీర్ ఢిల్లీ సిమ్లాను తలపిస్తుందని వాకర్ లు అభిప్రాయపడ్డారు. కాగా చలి తీవ్రతతో పొలాలలో వరి నారు ఎండిపోతుందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ప్రొఫెసర్ కు ఘనంగా సన్మానం

కొల్లాపూర్, డిసెంబర్ (ఎ.ఎం.ఎస్): నారాయణపేట పట్టణానికి చెందిన సత్యభాస్కర రెడ్డి మహబూబ్ నగర్ ఏంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తు ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. దీంతో శనివారం నారాయణపేట చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఫిజికల్ డైరెక్టర్ గా పని చేసి ప్రొఫెసర్ గా పదోన్నతి పొందటం గర్వకారణమని ప్రిన్సిపల్ మెర్సీ వసంత అన్నారు.

# హత్యా ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ రఘు చందర్

## నిందితుల రిమాండ్

ధర్మపురి,డిసెంబర్ 22(వుదయం విలేఖరి): మండలంలోని నేరెళ్ల గ్రామ శివారులోని అటవి ప్రాంతంలో ఓ వ్యక్తిని హత్య చేసి కాల్చివేసిన ఘటనలో నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ రఘుచందర్, ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి లు తెలిపారు. ఆదివారం హత్య చేసి, కాల్చిన ఘటన స్థలిని డీఎస్పీ రఘు చందర్,ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి, ఎస్సై లు ఉదయ్ కుమార్ ,శ్రీధర్ రెడ్డి లతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కేసు విచారణలో భాగంగా ఘటనస్థలిని పరిశీలించి ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్, శివ పంచ నామాలు నిర్వహించారన్నారు. ఈ కేసులో నేరెళ్ళ గ్రామానికి చెందిన గోపాల్ రమేష్ కమలాపూర్ గ్రామానికి చెందిన గండికోట శేఖర్ అనే నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో లోతైన దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



# అభివృద్ధిలో యువతరం భాగస్తులు కావాలి...

## : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22,(వుదయం ప్రతినిధి ),131 కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతోపాటు యువకుల పాత్ర ఎంతో కీలకమని, అభివృద్ధిలో యువతరం భాగస్వామ్యులు అయితేనే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీ అభివృద్ధికి గతంలో ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రాబోయే రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు సారా శివకుమార్ గౌడ్ (దిలీప్), ప్రధాన కార్యదర్శి కురుమ రాజేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు నరేష్, సయ్యద్ అన్వర్, నరసింహ చారి, అంబా రాజు, కిష్టయ్య గౌడ్, రాజు, నాగభూషణం, నాగేష్, వైకుంఠం, పొన్నాల శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్, సయ్యద్ అహ్మద్, కలెం శ్రీకాంత్ గౌడ్, తులసి బాయ్, సంధ్య, పుష్ప, తదితరులు పాల్గొన్నారు,

# సామూహిక అనగాష్టమి వ్రతాలను జయప్రదం చేయండి



మంచిర్యాల డిసెంబర్ 22వుదయం : మంచిర్యాల గోదావరి తీరంలోని గౌతమేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈ నెల 23 వ తేదీన సోమవారం మార్గశివ మాసం బహులాష్టమి సందర్భంగా 1008 మందితో సామూహిక అనగాష్టమి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు అనగాష్టమి నిర్వాహకులు తెలి పారు. ఆదివారం గౌతమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనగాష్టమి వ్రత అర్చకులు వేణుగో పాల్ శర్మ మాట్లాడుతూ, అవదూత దత్త పీఠాదిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశిస్సులతో 1008 మందితో పెద్ద ఎత్తున సామూహిక అనగాష్టమి వ్రతాలను నిర్వహిం చడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్రతాలలో ప్రధాన పీఠాలపై కూర్చుని వ్రతాలు నిర్వహించుకునే వారికి వెయ్యి రూపాయల రుసుము, సాధారణంగా కూర్చునే వారికి వంద రూపాయల రుసుము ఉంటుందని వివరించారు. జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అధిక సంఖ్యలో సామూహిక అనగాష్టమి వ్రతాలను భక్తులు విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామూ హిక అనగాష్టమి వ్రతాల నిర్వాహకులు పడకంటి శ్రీని వాస్, కేశెట్టి వంశీకృష్ణ, నకిరెకొమ్ముల రాజేంద్రప్రసాద్, కుకుడపు గాయత్రి, రాజు పాల్గొన్నారు.

# చరిత్రలో కాకా సేవలు చిరస్మర ణీయం

## పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకులు కాకా



ధర్మపురి,డిసెంబర్ 22(వుదయం విలేఖరి): చరిత్రలో కాకా సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, నిరుపేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు కాకా వెంకటస్వామి అని, పేద ప్రజలు ముద్దుగా పిలుచుకునే గుడిసెల వెంకటస్వామిగా కార్మిక నాయకుడిగా చరిత్రలో నిలుస్తా రని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షు డు నంగనభట్ల దినేష్ పేర్కొన్నా రు.ఆదివారం దివంగత మాజీ కేంద్రమంత్రి ( కాకా)గడ్డం వెంకట స్వామి వర్ధంతి ని పురస్కరించు కొని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌరస్తా వద్ద నాయకులు కాక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ సాధనకు కాకా చేసిన కృషి ఎనలేనిదని, కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పరితపించే నాయ కుడిగా, నిరుపేదల పక్షాన తుది శ్వాస వరకు నిలిచిన నాయకుడు కాకా వెంకటస్వామి అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలో వేముల రాజు,
ంచిలుముల లక్ష్మణ్, చీపురుశెట్టి రాజేష్, జక్కు రవీందర్,అప్పం. తిరుపతి,జే. సుముక్, ఎండి. రఫీయుద్దీన్,ఎండి షబ్బీర్,పాల. గణేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్,డిసెంబర్22(వుదయం ప్రతినిధి) యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, అశాంతికి సుక్రీస్తు పరిష్కర మార్గం చూపించార న్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటాలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఆమె పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ.రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తోపాటు పలువురు రెవెన్యూ,పోలీసు అధికారులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్ లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖా ఆశీర్వాదం తదితరులు అతిథులను సన్మానించారు.ఈ వేడుకల్లో సెయింట్ ఆల్ సెయిన్స్ చర్చ్ సీఎస్ఐ వారి ఆధ్వర్యంలో సండే స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటలు, యువతీ యువకులు పాడిన గీతాలు అలరించాయి.

# కుచినెర్ల గ్రామంలో బడిబయట పిల్లలు వన్డే మోటివేషన్ క్యాంపు



(గద్వాల డిసెంబర్ 22 వుదయం ప్రతినిధి)ఆదివారం రోజు కేటి దొడ్డి మండలంలో కుచినెర్ల గ్రామంలో కేటీదొడ్డి క్లస్టర్ లెవల్ బడిబయట వన్డే మోటివేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ మోటివేషనల్ క్యాంపుకు ఓ ఎస్ సి పిల్లలు బడిలో చేరని మిగిలిపోయిన పిల్లలను తీసుకురావడం జరిగింది. ఇందులో ముఖ్యంగా12,13,14 వయసు గల పిల్లలు ఈ వన్డే క్యాంపుకు రావడం జరిగింది. ఈ క్యాంపుకు రావటం వలన పిల్లలకు చదువు పట్ల అవగాహన చేయడం జరిగింది.ఇందులో పదిమంది పిల్లలు తక్షణమే రేపు బడిలో చేరే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. మిగతా పిల్లలను మళ్ళీ వాళ్ళ తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లి మళ్లీ మాట్లాడి మోటివేషన్ చేసి అడ్మిషన్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో మథర్స్ కమిటీ కన్వీనర్ సరోజమ్మ పాలుగోనడం జరిగింది

# జగిత్యాలలో రెనె హాస్పిటల్ ఉచిత వైద్య శిభిరం...

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్...



కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్వామి మినీ స్టేడియంలో ఆదివారం రెనె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఇట్టి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజయ్యారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు శిబిరంలో పలువురికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్ లత జగన్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ స్వామి డాక్టర్ అజయ్ కృష్ణ నర్సింగ్ స్టాఫ్ రామ కృష్ణ ప్రభాకర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతంరెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మనువాదుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

-రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్రలు చేస్తున్నారు!
అమిత్ షాను కేంద్రమంత్రి వర్గం నుండి తొలగించాలి!
-డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



హనుమకొండ, డిసెంబర్ 22(వుదయం జిల్లా ప్రతినిధి) : మనువాదుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్, నాగయ్యపల్లె గ్రామాలలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ప్రచార ఉ ద్యమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడకుండా సమాజంలో కుల వివక్షత, లింగ బేధ తారుతమ్య అసమానతలకు మూల కారణమైన మన ధర్మశాస్త్రం స్థానంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ త్యాగ ఫలితంగా భారత రాజ్యాంగం ఆవిర్భవించి పౌరులందరికి సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మనువాదులు కుట్రలు చేస్తున్నారని, సాక్షాత్తు రాజ్యాంగం పైనే ప్రమాణం చేసి కేంద్ర హోం శాఖ మంత్రిగా కొనసాగుతున్న బిజెపి అగ్ర నేత అమిత్ షా వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్రంలోని ప్రభుత్వ పెద్దలు,బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని, వారి కుట్రలను ప్రజాస్వామికవాదులు, అంబేద్కర్ వాదులు,సామాజిక ఉ ద్యమకారులతోపాటు, విద్యావంతులు,మేధావులు, మహిళలు అందరూ తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవి మహారాజ్,మండల అధ్యక్షుడు బాగాజి రజనీకాంత్,నాయకులు మాదాసి సుధాకర్, పోలేపాక రమేష్,గిన్నారపు ప్రమీల, పరికి కోమల తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలంగాణ విద్యార్థి అనుమానస్పద మృతి

## కుటుంబ సభ్యులను పరమార్శించిన ప్రణవ్ బాబు



కమలాపూర్ డిసెంబర్ 22(వుదయం ప్రతినిధి)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకువెళ్ళాడు కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం మాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లో ఉంటున్నాడు.అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్ మెంట్ కింద సెల్లార్ లో కారు లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని ఆదివారం వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు విషయం తెలియగానే కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు ఒకసారిగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరమర్శి%శీ%చారు.ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 22(వుదయం ప్రతినిధి)
మహాముత్తారం గ్రామానికి చెందిన పక్కల రాజబాబు తన 20000 రూపాయల విలువ గల మొబైల్ ఫోను తన బైక్ పై వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని ప్రదేశంలో కోల్పోగా మహాముత్తారం పోలీస్ స్టేషన్లో తన ఫోన్ పోయినట్లుగా ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తన పోగొట్టుకున్న సెల్ ఫోను ఆచూకీ కనుక్కొని ఆదివారం బాధితుడికి అప్పగించడం అయినది మండలంలో ఎవరైనా వారి మొబైల్ ఫోను పోగొట్టుకున్న లేక దొంగిలించబడిన పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ కనిపెట్టి బాధితులకు అప్పగించబడునని ఈ సందర్భంగా అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలియజేసినారు

# అయిలాపూర్ వాసికి విశ్వకర్మ సత్సంగం మెటుపల్లి చే సన్మానం...




కోరుట్ల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్గ్రామానికి చెందిన కవి సాహితీవేత్త రచయిత బెజ్జారపు కళ్యాణాచార్యులు సాహిత్య రంగంలో దూసుకెళ్తూ సమాజ ఉపయోగక రచనలు చేస్తూ భక్తి రస గీతాలు రచియిస్తూ ఎన్నో పురస్కారాలు పొందుతూ పలువురి మెప్పు పొందుతున్న మన విశ్వకర్మ బిడ్డ బెజ్జారపు కళ్యాణాచార్యులు వడ్రంగంలో తన వృత్తి తాను చేసుకుంటూ కూడా జ్యోతిష్య విద్యలో పట్టు సాధించి ఈ రంగంలో కూడా రాణిస్తూ మొన్నీ మధ్యనే మాస్టర్ ఆఫ్ ఆస్ట్రాలజీ ఎంఏ పట్టభద్రులు అయిన శుభ సందర్భముగా వీరిని అభినందిస్తూ విశ్వకర్మ సత్సంగం మెట్పల్లి శాఖ వారు సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన విశ్వకర్మ బిడ్డ ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు కళ్యాణాచార్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా మాకు మార్గదర్శకులే అని భావిస్తూ ఇంతటి విద్యను అందించినటువంటి గురువర్యులు శ్రీ రథం మదనాచార్యులు మునగాల యాదగిరాచార్యుల వారికి ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెలిపారు ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు మట్టెల గంగాధర్ బెజ్జారపు సత్యనారాయణ నూనె రాఘవాచార్యులు ఇల్లెందుల శ్రీనివాస్ బొమ్మెన రామస్వామి తునికి కిషన్ దురిశెట్టి అనంతస్వామి కొండ మురళి సిలుముల మహేష్ కోటగిరి విజయకుమార్ నాంపల్లి సంజీవ్ కుమార్ తదితరులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు కార్యవర్గం అయిలాపూర్ స్వర్ణకార సంఘ సభ్యులు గ్రామ సర్పంచ్ రాధ- సందయ్యలు తన మిత్రులు దువ్వ జనార్ధన్ బండ్ల ధనుంజయ డాక్టర్ ప్రకాష్ సందుపట్ల సుధాకర్ సురేష్ గుద్దేటి శ్రీనివాస్ సదానందం గట్ల అనంత స్వామి పలువురు అభినందించారు

# అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే.



పరకాల డిసెంబర్ 22 (వుదయం ప్రతినిధి): హనుమకొండ, భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం రోజున మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి చే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వామి మహా పడి పూజను కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో జరిపారు.స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారు మోగింది. ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం, అయ్యప్ప మాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి.అయ్యప్ప పడిపూజ ముగిసిన అనంతరం పరకాల ఎమ్మెల్యే%జ%రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించారు .ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కటుకురి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చందుపట్ల రాఘవరెడ్డి, దార్న వేణుగోపాల్,కొలుగురి రాజేశ్వరరావు, ఒంటేరు శ్రవణ్,చిత్తిరెడ్డి వెంకటరెడ్డి,పర్నేం మల్లారెడ్డి,మచ్చ సుమన్,ఇర్ల చిన్ని,ఎండి అలీ,మలహాలరావు, పర్నేం తిరుపతి రెడ్డి,బొచ్చు శ్రీధర్,ఒంటేరు వేణు,నాగుర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



యాదాద్రి భువనగిరి తుర్కపల్లి : డిసెంబర్ 22 ( వుదయం ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సిపిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్వగృహం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించిన హరి హర పుత్ర శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవంలో పాల్గొన్న ప్రముఖ కవి అందెశ్రీతో కలిసి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కోట సురేష్,బండారి శ్రీను,కోట కరుణాకర్,మాడి శెట్టి సురేందర్,గుండె బోయిన కృష్ణ మూర్తి,కళాశికం అమరేందర్, నిఖిల్ గౌడ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# చక్కని ఆరోగ్యం

## ఏలకులు ఆరోగ్య ప్రయోజనాలు, అదే పనిగా నోట్లో వేసుకుంటే...



సుగంధ ద్రవ్యాల్లో ఏలకులు కూడా ఒకటి. వీటిని వంటల్లో మంచి సువాసన కోసం మాత్రమే కాదు... ఆరోగ్యపరంగా అందులో వున్న విలువలను శరీరానికి అందించేందుకు వేస్తుంటారు. ఈ యాలకులు చేసే ఉపయోగాలు కొన్నింటిని చూద్దాం. కొందరు కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటారు. అలాంటివారు యాలకులు పొడి చేసి, అర టీస్పూన్ పౌడర్ తీసుకొని చిన్న గ్లాసులో సగం నీళ్లు తీసుకుని ఉడకబెట్టాలి. ఆ నీటిని తాగితే కడుపు ఉబ్బరం తగ్గి కడుపులో వున్న అపానవాయువు వదిలిపోతుంది. పిల్లలలో జలుబుకి యాలకులు మంచి ఔషధంగా చెప్పవచ్చు. నాలుగు లేదా ఐదు యాలకులు నిప్పులపై వేసి ఆ పొగను పీల్చినట్లయితే ముక్కు కారటం తగ్గుతుంది. అధిక సూర్యరశ్మిలో తిరిగినప్పుడు తేలికపాటి తలనొప్పి రావచ్చు. ఇందుకోసం, నాలుగు లేదా ఐదు యాలకులు చూర్ణం చేసి, వాటిని సగం టంబ్లర్ నీటిలో వేసి, కషాయాలను తయారుచేసి, కొద్దిగా తాటి జామ్ వేసి త్రాగాలి, వెంటనే మైకము తొలగిపోతుంది. డిప్రెషన్ ఉన్నవారు 'ఏలకుల టీ' తాగితే సాధారణ స్థితికి వస్తారు. తక్కువ టీ పౌడర్, ఎక్కువ ఏలకులు టీని కలిపి తీసుకుంటే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. ఐతే ఏలకులు ఎక్కువగా నమలడం లేదంటే నోటిలో చాలా సమయం అలాగే ఉంచడం మంచిది కాదు.

## ఈ పండు ఎన్ని జబ్బులకు చెక్ పెడుతుందో తెలిస్తే షాక్ అవుతారు

మనకు దొరికే ఎన్నో పండ్లలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి అందుకే రోజుకి ఒక పండు తింటే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఈరోజు గ్రీన్ మిలన్ గురించి తెలుసుకుందాం దీని గురించి మనలో చాలా మందికి తెలియదు. గ్రీన్ మిలన్ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది ఎన్నో సమస్యలకు చెక్ పెట్టవచ్చు ఈ చలి కాలంలో జలుబు దగ్గు వైరల్ ఇన్ఫెక్షన్ వస్తూ ఉంటాయి అందుకే ఈ సమస్యలకు చెక్ పెట్టాలంటే శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండాలి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండాలి అంటే యాంటీ ఆక్సిడెంట్స్ మరియు విటమిన్ సి సమృద్ధిగా ఉన్న ఆహారాలను తీసుకోవాలి. గ్రీన్ మిలన్ లో విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటాయి అందువల్ల ఈ చలికాలంలో ప్రతిరోజు గ్రీన్ మిలన్ తీసుకుంటే శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి చలికాలంలో వచ్చే రోగాలను తగ్గిస్తుంది అలాగే బరువు తగ్గించడంలో కూడా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది దీనిలో నీటిశాతం ఎక్కువగా ఉండటం వలన ఆకలి తొందరగా వేయకుండా చేస్తుంది క్యాలరీలు తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన కూడా బరువు తగ్గుతారు ఫైబర్ సమృద్ధిగా ఉండటం వలన జీర్ణ సంబంధ సమస్యలు ఏమీ లేకుండా చేస్తుంది. అలాగే మలబద్ధకం సమస్యతో బాధ పడుతున్న వారికి గ్రీన్ మిలన్ మంచి పరిష్కారం అని చెప్పవచ్చు సోడియం తక్కువగా పొటాషియం ఎక్కువగా ఉండటం వలన రక్తపోటు



నియంత్రణలో ఉంటుంది దాంతో గుండెకు సంబంధించిన సమస్యలు రావు.ఇక క్యాల్షియం, మెగ్నీషియం కూడా పుష్కంగా ఉంటే ఈ గ్రీన్ మిలన్ తీసుకుంటే.ఎముకలు, దంతాలు దృఢంగా మారతాయి.

## అరటికాయ తింటే బరువు తగ్గుతారా?



ఇందులో వుండే ఇనుము, పిండిపదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటికాయ ఆకలిని నియంత్రిస్తుంది. ఇంకా అరటికాయతో పాటు మిరియాలు, జీలకర్ర చేర్చి వండితే ఎంతో మంచిది. అరటికాయను తీసుకుంటే కడుపులో మంట, నోటిలో నీరు చేరడం, దగ్గు వంటి రుగ్మతలను దూరం చేసుకోవచ్చు.

డయాబెటిస్ పేషెంట్లు మధ్యాహ్నం పూట తీసుకునే ఆహారంలో అరటికాయను తీసుకోవడం మంచిది. అరటికాయ పైనున్న తొక్కను తొలగించి పచ్చడిలా నూరి అన్నంతో కలిపి తీసుకుంటే మంచి ఫలితం వుంటుంది. దీనిని తీసుకుంటే రక్తవృద్ధి, శారీరక బలం చేకూరుతుంది. శరీరంలోని ట్యాక్సిన్లను తొలగించి.. క్యాన్సర్ కణతులను ఏర్పడకుండా చేస్తుంది.

అరటికాయలో విటమిన్లు, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా వున్నాయి. ఇవి ఎముకలకు బలాన్నిస్తాయి. అంతేగాకుండా మోకాళ్ల నొప్పిని నయం చేస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు

అరటి కాయను ఆహారంలో చేర్చుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అరటికాయను తీసుకుంటే బరువును తగ్గించుకోవచ్చు. అరటి కాయకు పేగులను శుద్ధీకరించడం, అందులోని కొవ్వు సెల్స్‌ను నశింపజేస్తుంది. తద్వారా బరువు సులభంగా తగ్గుతారు. అరటి కాయ రక్త కణాల్లోని గ్లూకోజ్‌ను పీల్చడాన్ని ఆపేస్తాయి. ఇన్సులిన్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తుంది. అరటికాయలోని ఫైబర్ అజీర్తికి చెక్ పెడుతుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.

## మునక్కాయలు తింటున్నారా ?



మునక్కాయలు అంటే ఇష్టపడని వాళ్ళు ఉండరేమో.. సాంబార్ తో పాటుగా కర్రీ లలో కూడా ఈ కాయలను ఎక్కువగా వాడుతుంటారు. ఎంత ఎక్కువ రుచిగా ఉంటాయో అంతకు మించి ఆరోగ్య విలువలను కలిగి ఉంటాయి. సర్వరోగ నివారిణిగా ఈ మునగను అంటారు.. ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ఈ చెట్టును దేవతగా పూజిస్తారు అంటే అతి శయోక్తి కాదు.. పోషకాహార లోపంతో బాధపడే తల్లులూ పిల్లలకు మందులతోబాటు మునగాకు పొడినీ బోనస్‌గా ఇస్తున్నాయి. అందుకే మునగాకు టీ తాగడం వల్ల మధుమేహం తగ్గిందనీ పొడి తినడం వల్ల పాలు బాగా పడతాయట.. ముఖ్యంగా ఈ మునగాకును రక్తహీనతతో బాధపడుతుంటే కాస్త వండిన మునగాకునో లేదా టీస్పూను పొడినో రోజూ వేడి వేడి అన్నంలో వేసుకుని తింటే ఐరన్ వృద్ధి, రక్తం సమృద్ధి. ఈరోజుల్లో పసివయసును దాటకుండానే కంటిజబ్బులనేకం. రేచీకటి బాధితులూ ఎక్కువే.

. అయితే ఇందులో బీటాకెరోటిన్ ఎక్కువగా ఉంటుంది.దాదాపు 300 రకాల వ్యాధులను నయం చేయడంలో ఈ మునగ చెట్టు అద్భుతంగా ఉపయోగడుతుంది.ఇందులోని ఓషధుల ప్రభావానికి శరీరంలోని బ్యాక్టీరియా, ఫంగస్‌లన్నీ పలాయన మంత్రం పఠిస్తాయి. క్యాన్సర్లూ అల్సర్లూ దరి చేరవు..అధిక బరువు తో బాధ పడేవారు ఈ మునగ చెట్టుకు సంబందించిన దేనినైనా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ఇట్టే కరిగిపోతుంది.100 గ్రా. ఎండిన ఆకుల్లో. పాలల్లో కన్నా 17 రెట్లు కాల్షియం, అరటిపండ్లలోకన్నా 15 రెట్లు పొటాషియం, క్యారెట్లలోకన్నా 10 రెట్లు విటమిన్-ఎ, పాలకూరలోకన్నా 25 రెట్లు ఐరన్ శరీరానికి అందుతుంది.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రోగాలను నయం చేసే దివ్య ఔషదం అని చెప్పాలి..ప్రపంచంలో కెల్లా 96 పోషకాలను కలిగి ఉన్న ఏకైక చెట్టుగా ఈ మునగ పిలవబడుతుంది..చూసారుగా విరివిగా కనిపించే మునగాకు ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. ఇప్పటినుంచి మీరు కూడా ఆహారంలో చేర్చుకోండి.. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి..

## నాగ్ స్టైల్... నాదే!

ఇంజినీరింగ్ పూర్తిచేసి ఓ బహుళజాతి సంస్థలో ఉద్యోగం సంపాదించినా మనోజ్ఞ మనసు అక్కడ ఉండేది కాదు. తన లక్ష్యం ఫ్యాషన్ డిజైనర్ కావాలని. చివరకు ఉద్యోగం వదిలేసి ఆ రంగంలోకి వెళ్లి...స్టైలిస్ట్‌గా మారింది. నిజామాబాద్‌కు చెందిన అవునూరి మనోజ్ఞ బీటెక్ పూర్తి చేసి, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఓ బహుళజాతి సంస్థలో ఉద్యోగానికి ఎంపికైంది. సరికొత్త ఫ్యాషన్లని గమనించడమే కాదు, ట్రెండీ దుస్తులు వేసుకోవడమూ ఆమెకు ఇష్టం. ఎప్పటికప్పుడు ఆ రంగంలోకి వెళ్లాలనుకునేది. ఓరోజు దుస్తుల డిజైన్ చేయించుకునేందుకు వెళ్లిన తను ఆ డిజైనర్‌ని చూశాక ఫ్యాషన్ రంగంపై మరింత ఆసక్తిని పెంచుకుంది. ఆపైన ప్రైవేటుగా ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు పూర్తి చేసింది. తర్వాత నిఫ్ట్-ముంబయిలో ఫ్యాషన్ టెక్నాలజీలో పీజీ చేసింది. హైదరాబాద్ వచ్చాక 'సైరా' సినిమాకు అసిస్టెంట్ ఫ్యాషన్ డిజైనర్‌గా అవకాశం లభించిందామెకు. ఆ సినిమాలో పాత్రల ఆహార్యం కోసం స్టైలిస్ట్ సుస్మితతో కలిసి దాదాపు ఆరు నెలలు పనిచేసింది మనోజ్ఞ. సైరా తర్వాత హీరో నాగార్జునకు స్టైలిస్ట్‌గా పనిచేసే అవకాశం కొట్టేసింది. నాగ్ చేసే రియాలిటీ షో, వాణిజ్య ప్రకటనలకు ఈమె ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేసింది. ఆ తర్వాత సమంత,



రమ్యకృష్ణలకు సైతం కొన్ని కార్యక్రమాల్లోనూ డిజైనర్‌గా వ్యవహరించింది మనోజ్ఞ. ఆమె పనితనాన్ని మెచ్చి 'లవ్‌స్టోరీ' సినిమాలో నాగచైతన్య, 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'లో అఖిల్ స్టైలిస్ట్‌గా అవకాశం ఇచ్చారు. అంతేకాదు, ఇటీవల ఓ వాణిజ్య ప్రకటనలో నాగచైతన్య, సమంతలకు డిజైనర్‌గా వ్యవహరించింది.

## బిగ్ బాస్ పై మళ్లీ నోరు పారేసుకుంది



బిగ్ బాస్ సీజన్ 3 లో రాహుల్ సిప్లిగంజ్ మరియు పునర్నవిల జోడీ ప్రేక్షకులను అలరించింది. వీరిద్దరి కాంబోతో గత సీజన్ కు మంచి రేటింగ్ వచ్చింది అనడంలో సందేహం లేదు. బిగ్ బాస్ సీజన్ 3 విజేతగా రాహుల్ నిలవడంలో పున్ను పాత్ర చాలా ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉయ్యాల జంపాల సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయిన ఈ అమ్మడు ఆ తర్వాత పెద్దగా ఆపర్లు తెచ్చుకోలేదు. ఈమెను జనాలు పెద్దగా గుర్తించలేదు. కాని ఎప్పుడైతే బిగ్ బాస్ ఆమె పాల్గొన్నదో అప్పటి నుండే ఆమె ను అంతా గుర్తించడం మొదలు పెట్టారు. కాని పునర్నవి మాత్రం బిగ్ బాస్ కు వెళ్లి చాలా పెద్ద తప్పు చేశాను అంటూ గతంలో వ్యాఖ్యలు చేసింది. ఇటీవల మరోసారి బిగ్ బాస్ గురించి ఆమె మాట్లాడుతూ తనకు బిగ్ బాస్ ప్రత్యేకంగా ఇచ్చింది ఏమీ లేదని పేర్కొంది. నేను బిగ్ బాస్ లో పాల్గొనడం వల్ల గొప్పగా మార్పు ఏమీ రాలేదని పేర్కొంది. కాని నెటిజన్స్ మాత్రం బిగ్ బాస్ లో ఆమె పాల్గొనకుంటే ఇప్పటికే ఆమెను జనాలు పూర్తిగా మర్చిపోయే వారు. కాని ఇప్పుడు ఆమెకు సోషల్ మీడియాలో లక్షల్లో ఫాలోవర్స్ మరియు వెబ్ సిరీస్ ల్లో ఆఫర్ కు కారణం ఖచ్చితంగా బిగ్ బాస్ అంటున్నారు. ఆ విషయాన్ని మర్చి పోయి పునర్నవి బిగ్ బాస్ ను మళ్లీ మళ్లీ విమర్శిస్తుంది అంటూ నెటిజన్స్ ఆరోపిస్తున్నారు.

## అది చిరస్మరణీయమైన క్రిస్మస్!!

అమెరికాలోని విస్కాన్సిన్ లో ఒక షాపింగ్ మాల్ చిరుద్యోగి, ఏడాదంతా కూడబెట్టిన తన డబ్బుతో బహుమానాలు కొని క్రిస్మస్ సమయంలో సాంటాక్లాజ్ గా వాటిని పిల్లలకు పంచుతాడు. అంతా అతన్ని సాంటా అనే పిలుస్తారు. ఒక క్రిస్మస్ సమయంలో చిన్న పిల్లవాడు, వృద్ధురాలైన అతని తాతమ్మ, చేతిలో ఒక పదేళ్ల పాప ఫోటోతో వచ్చి ఆయన్ను కలిశారు. ఎవరీమె? అనడిగాడు సాంటా. 'నా సోదరి శారా' అన్నాడా పిల్లాడు. అతన్ని దగ్గరికి తీసుకొని 'ఇదిగో ఈ బహుమానాల్లో నీకు, నీ సోదరికి కూడా ఏమి కావాలో తీసుకో' అన్నాడు సాంటా. అపుడతని తాతమ్మ, 'శారా రక్తకణాల కాన్సర్‌తో ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య ఉంది. ఈ క్రిస్మస్ దాకా ఆమె బతకదేమో అంటున్నారు డాక్టర్లు. కాని శారా ఈ క్రిస్మస్ కు సాంటాను చూడాలనుకొంటోంది.

వీలైతే ఒకసారి ఆసుపత్రికి రాగలరా? అని ఆమె సాంటాను కన్నీళ్లతో ప్రాధేయపడింది. శారా కథ విన్న సాంటా బాగా కలత చెంది, సరేనన్నాడు. ఆ సాయంత్రమే తన సాంటాడ్రెస్‌లో అతను ఆసుపత్రికి వెళ్ళాడు. గదిలో శారా అస్థిపంజరంలాగా మంచం పైన ఉంది. ఆమె తల్లి, తండ్రి, తమ్ముడు, తాతమ్మ, మరొక ఆంటీ చుట్టూ ఉన్నారు. కృశించిన ఆమె వంటి నిండా మచ్చలున్నాయి. కీమోథెరపీతో వెంట్రుకలు పూర్తిగా ఊడిపోయాయి. గదినిండా మృత్యువు వాతావరణం. సాంటా మనస్సు చివుక్కుమంది. అయినా తమాయించుకొని, సాంటా పద్ధతిలో ఒహ్హో... అంటూ పెద్దగా ఆనంద శబ్దాలు చేస్తూ గదిలోకి వెళ్ళాడు. అతన్ని చూసి ఆనందం పట్టలేక 'సాంటా ...' అంటూ శారా గట్టిగా అరిచి మంచం మీది నుండి లేవబోయింది. సాంటా పరిగెత్తుకెళ్లి ఆమె నుదుటి మీద ముద్దు పెట్టి, ఆమె పక్కనే కూర్చున్నాడు. శారా ఆనందంతో సాంటాకు ఏవేవో ఊసులు చెబుతోంది. కన్నీళ్లు ఆపుకొంటూనే సాంటా అవన్నీ వింటూ తాను కూడా చెబుతున్నాడు. శారాలో అంత ఆనందాన్ని చూసిన కుటుంబ సభ్యుల ఆనందానికి కూడా అంతు లేకుండా పోయింది. దానికి కారకుడైన సాంటాకు కృతజ్ఞతలు తెలిపారు. అంతలో నర్స్ వచ్చి, ఇక వెళ్లిపోవాలంటూ సైగచేసింది. 'శారా, ఒక దేవదూతను నీకోసం ప్రత్యేకంగా నియమించమని దేవుని ప్రార్థిస్తాను' అన్నాడాయన.

అంతా కళ్ళు మూసుకోగా, సాంటా ఆమె మంచం వద్ద మోకరిల్లి, శారా తల మీద చేయి పెట్టి,'దేవా ఈ చిన్న బిడ్డను ముట్టండి, శారా వ్యాధిని బాగుచెయ్యండి' అంటూ ప్రార్థించాడు. అంతా 'ఆమెన్' అన్న వెంటనే, 'సైలెంట్ నైట్...' అనే సాంప్రదాయక క్రిస్మస్ కీర్తనను సాంటా శ్రావ్యంగా అందుకోగా, చెమ్మగిల్లిన నేత్రాలతో సారాతో సహా అంతా కలిసి అద్భుతంగా పాడారు. 'శారా, నేను చనిపోతున్నాను అనికాక, నేను బాగవుతాను అన్న భావన ఇక నుండి నీలో బలపడాలి.

ఈ వేసవిలో నువ్వు నీ స్నేహితులతో తనివి తీరా ఆడుకోబోతున్నావు. వచ్చే ఏడాది క్రిస్మస్ సమయంలో నా మాల్ కు వచ్చి నన్ను కలుసుకోబోతున్నావు' అని సాంటా శారాకు ధైర్యం చెప్పాడు. మెరిసే కళ్ళతో శారా 'సరే సాంటా' అంది . సాంటా శారాకు ఆటవస్తువులివ్వలేదు, ఆ క్రిస్మస్‌కు జీవితంపై 'ఆశ' అనే గొప్ప బహుమతినిచ్చాడు.

అంతా ఆయన్ను హత్తుకొని సాగనంపారు. శాంటా రాకతో అక్కడి శ్మశానవాతావరణం కాస్తా పండుగ వాతావరణమైంది.ఏడాది తరువాత మాల్‌కు ఒకమ్మాయి వచ్చి సాంటాను



కలిసి 'నేను గుర్తున్నానా సాంటా?' అనడిగింది. పిల్లలందరితో అన్నట్టే 'ఎందుకు గుర్తులేవు? ఉన్నావు' అన్నాడు సాంటా. 'పోయిన ఏడాది నన్ను చూసేందుకు మీరు ఆసుపత్రికి వచ్చారు' అని ఆమె అంటూండగానే సాంటాకు గుర్తొచ్చి 'నీవు శారావు కదూ' అన్నాడు అత్యాశ్చర్యంగా. అద్భుతం!! జుట్టు బాగా పెరిగి, ఎంతో బొద్దుగా, అందంగా, ఆరోగ్యంగా ఉంది శారా. ఆనందబాష్పాలతో శారాను సాంటా హత్తుకున్నాడు. ఆమెతో పాటు కుటుంబ సభ్యులంతా వచ్చారు. ఈసారి ఆమె బొమ్మల కోసం రాలేదు.

తనలాంటి పిల్లలకు పంచమంటూ బోలెడు ఆటబొమ్మలు, వస్తువులు తెచ్చిచ్చి వెళ్ళింది. 'ఇది నేను ఎన్నటికీ మర్చిపోలేని క్రిస్మస్' అంటూ, శారాకిచ్చిన 'కొత్త జీవితం' అనే బహుమానానికి ఆకాశం వైపు చూస్తూ సాంటా దేవునికి కృతజ్ఞతలు తెలిపాడు.నిరుపేదలు,

ముఖ్యంగా నల్లజాతీయుల జీవితాల్లో క్రిస్మస్ ఆనందాన్ని నింపేందుకు కొందరు క్రైస్తవ పెద్దలు అమెరికాలో 1773 లో నెలకొల్పిన సంప్రదాయమే సాంటా క్లాజ్ గా ప్రసిద్ధి చెందింది. ఇవ్వడంలోని ఆనందాన్ని, తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి రక్షకుడుగా ఇచ్చిన 'క్రిస్మస్' ద్వారా దేవుడు మానవాళికి నేర్పించాడు. అది అర్థం కాక, జీవితంలో ఆనందించడం తెలియని, ఇతరులు ఆనందిస్తే ఓర్వలేని, 'డబ్బు దండగ' అని అన్నింటినీ కొట్టి పారేసే కొందరు 'క్రైస్తవ పరిసయ్యులు', అసలు క్రిస్మస్ చేసుకోవచ్చా? సాంటా క్లాజ్ సంప్రదాయం బైబిల్‌లో ఉందా? అంటూ కోడిగుడ్డుపై ఈకలు లాగుతుంటారు. సెల్ ఫోన్లు, ఫేస్‌బుక్ బైబిల్‌లో ఉన్నాయా? మరి వాటినెందుకు వాడుతున్నారు? మరి కొందరైతే, క్రిస్మస్, తోటివారు, పేదల పట్ల మన ప్రేమను చూపే పండుగైతే, ఎన్ని ప్రసంగాలు చేస్తే లేదా ఎన్ని వింటే అది అంత గొప్ప క్రిస్మస్ అని భావించే స్థాయికి దిగజారారు. మనది అనుదినం దేవుని ప్రేమను ప్రకటించే జీవితమైతే, ఏడాదికి 365 క్రిస్మస్ పండుగలు చేసుకొంటున్నట్టే. లేకపోతే, యేడాదికి కనీసం ఒకటైనా అర్థవంతమైన క్రిస్మస్ చేసుకోవద్దా?

## ముక్కోటి ఏకాదశి అంటే ఏమిటో తెలుసా...?

మన సంప్రదాయం, హిందూ శాస్త్రం ప్రకారం మార్గశిర మాసానికి గొప్ప విశిష్టత ఉంది. సాక్ష్యాత్తు ఆ విష్ణు భగవానుడికి ఈ మాసమంటే చాలా ఇష్టం. ఈ మాసం మధ్యలోనే ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ నెలలో మరో శుభ దినం కూడా ఉంది. అదే వైకుంఠ ఏకాదశి, దేనిని ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ ఏకాదశి ఈ ఏడాది డిసెంబర్ 25వ తేదీన వచ్చింది. ఈ ముఖ్యమైన రోజున భక్తులంతా ఉత్తర ద్వారంలో శ్రీమన్నారాయణుని దర్శించుకోవాలని ఎంతగానో ఆరాటపడతారు. ప్రతి సంవత్సరం ఇరవై నాలుగు ఏకాదశుల్లో ప్రతి ఒక్కటీ పవిత్రమైనదే. కానీ వీటిలో వైకుంఠ ఏకాదశి మాత్రం ఉండదు. ఎందుకంటే అన్నీ ఏకాదశులు చంద్రమానం ప్రకారం లెక్కిస్తే.. దీనిని మాత్రం అన్నింటికంటే భిన్నంగా సౌరమానం ప్రకారం లెక్కిస్తారు. అందుకే సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి లేదా వైకుంఠ ఏకాదశి, స్వర్గద్వార ఏకాదశి అని అంటారు.శ్రీమహావిష్ణువుకు నెలవైన వైకుంఠంలోని ద్వారాలు ఆ పవిత్రమైన రోజునే తెరచుకుంటాయి. కాబట్టి దీన్ని వైకుంఠ ఏకాదశిగా భావిస్తారు. ఇలా మేల్కొన్న స్వామివారిని దర్శించుకోవడానికి పుష్యమాస శుక్లపక్ష ఏకాదశి రోజున ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అంటారు. క్రుత యుగంలో ముర అనే ఒక రాక్షసుడు దేవతలను, రుషులను, ప్రజలను నిత్యం పట్టిపీడించేవాడు. తన ఆగడాలను, దోపిడీలను, హింసను తట్టుకోలేని వారు శ్రీవిష్ణుమూర్తికి తమ గోడు చెప్పుకున్నారు. దీంతో మురాసురుడిని సంహరించేందుకు స్వయంగా విష్ణుమూర్తే బయలుదేరతారు. ఈ విషయం తెలుసుకున్న మురాసురుడు సముద్ర గర్భంలోకి వెళ్లి దాక్కుంటాడు. దీంతో తనని బయటకు రప్పించేందుకు ఓ ఆలోచన చేసిన విష్ణుమూర్తి ఓ గుహలోకి వెళ్లి నిద్రపోతున్నట్లు నటిస్తాడు. ఇదే మంచి సమయం అని భావించిన మురాసురుడు గుహలోకి ప్రవేశించి నారాయణుడిని వధించాలని బయటకు వస్తాడు. అనుకున్నదే తడవుగా గుహలోకి ప్రవేశించి కత్తి దూసేందుకు ప్రయత్నించేలోపే ఓ శక్తి అకస్మాత్తుగా వచ్చి మురాసురుడిని సంహరిస్తుంది.

# సినిమా

## ఈ అందాల భామ టాలీవుడ్‌కు దూరం అవుతుందా?



చాలా మంది హీరోయిన్ తెలుగులో సినిమాలు చేసి ఆపై తమిళ్, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకొని స్టార్స్ గా మారారు. కాగా కొంతమంది బాలీవుడ్ కు చెక్కేశాక తెలుగులో పూర్తిగా సినిమాలు తగ్గించారు. రీసెంట్ డేస్ లో రకుల్, తమన్నా కూడా బాలీవుడ్ పై ఎక్కువగా దృష్టి పెడుతూ టాలీవుడ్ లో జోరు తగ్గించారు. అంతకు ముందుకు కూడా చాలా మంది అందాల భామలు టాలీవుడ్ వదిలి బాలీవుడ్ కు వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లోకి మరో ముద్దుగుమ్మ చేరుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఆ అమ్మడు. యంగ్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. కానీ ఇప్పుడు అంతగా అవకాశాలు అందుకోలేకపోతుంది. దాంతో బాలీవుడ్ కు చెక్కేయాలని డిసైడ్ అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరంటే..

హీరోయిన్ గా సక్సెస్ కావడం అంత ఈజీ కాదు. ఎంతో మంది కుర్ర హీరోయిన్స్ ఇప్పటికీ స్టార్ డమ్ కోసం ఎదురుచూస్తున్నారు. అవకాశాలు వస్తున్న అదృష్టం కలిసి రాని భామల్లో రాశి ఖన్నా ఒకరు. ముందుగా ఈ చిన్నది బాలీవుడ్ లో సినిమాలు చేసింది. ఆతర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. మొదటి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే అందం, నటన పరంగానూ రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ఇక రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటో షూట్స్ చేస్తున్నారు. ఇదంతా బాలీవుడ్ లో అవకాశాల కోసమే అని అంటున్నారు. మరి నిజంగానే ఈ అమ్మడు టాలీవుడ్ కు దూరం అవుతుందా లేదా అనేది చూడాలి.





## మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

ఆర్మాక్స్ అత్యంత ప్రేక్షకాదరణ పొందిన నటీనటుల జాబితాను ప్రకటించింది. ఇందులో టాలీవుడ్ నుంచి ప్రభాస్ మోస్ట్ పాపులర్ నటుడిగా నిలవగా.. హీరోయన్లలో సమంత టాప్‌లో నిలిచింది. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్, అల్లు అర్జున్, షారుక్ ఖాన్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, మహేశ్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు.

## నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ - శంకర్ - దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.



## 'బలగం' తర్వాత నాపై ఒత్తిడి పెరిగింది

చిన్నసినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా అనంతరం అందరిచూపు దర్శకుడు వేణుపై పడిన విషయం తెలిసిందే. బలగం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వేణు ఎలాంటి సినిమా తీయబోతున్నాడు అని సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా.. తన తర్వాతి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' అంటూ అందరికి షాక్ ఇచ్చాడు. అయితే 'ఎల్లమ్మ' అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుంది ఎవరు లీడ్ రోల్ చేయబోతున్నారు అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు దర్శకుడు వేణు. మీడియాతో మాట్లాడుతూ.. "బలగం సినిమా హిట్ అయిన తర్వాత నా బాధ్యత మరింత పెరిగింది. అయితే అందరూ అనుకున్నట్లే బలగం తర్వాత వేణు ఏం తీస్తున్నాడు అనే ఒత్తిడి అయితే ఉంది. ఆ ప్రెషర్‌నే బాధ్యతలాగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా వలన అందరూ ఫస్ట్ నన్ను ప్రేమించారు. ఇప్పుడు గౌరవిస్తున్నారు. దీన్ని మళ్లీ నిలుపుకోవాలని గ్యాప్ తీసుకుంటున్నాను. అందుకే ఎల్లమ్మ కథ లేట్ అవుతుంది. ఈ సినిమాలో కల్చర్ ఉంటది.. ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమాపై న్యూ ఇయర్‌లో అప్‌డేట్ ఇస్తాము. దిల్ రాజు గారు ఈ సినిమాను నిర్మించబోతున్నారు" అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

